


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 25-09-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 14 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కె.జి.హెచ్...
# పేద వారి దేవాలయం

**సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌కు డా.వై.యస్.ఆర్. బ్లాక్‌గా ప్రతిపాదనలు**

**విజయసాయిరెడ్డి ఎం.పి. నిధులతో ఆర్.ఓ. ప్లాంట్లు ప్రారంభం**

**రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు**

విశాఖపట్నం: కె.జి.హెచ్.లో నిర్మించి వినియోగంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌కు డా. వై.యస్.ఆర్. సూపర్ స్పెషాలిటీ బ్లాక్ గా పేరు పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖామంత్రి అవంతి శ్రీనివాసరావు కె.జి.హెచ్. సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. మంగళవారం కె.జి.హెచ్.లో రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి ఎం.పి. నిధులు ఎనిమిది లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంటల్‌లను ఆయన ప్రారంభించారు. ఇందులో ఒక ఆర్.ఓ. ప్లాంట్ కిడ్నీలకు సంబంధించిన నెఫ్రాలజీ బ్లాక్ లోని, రెండవ ఆర్.ఓ. ప్లాంట్ బ్లడ్ బ్యాంక్ దగ్గర డయాలసిస్ కేంద్రం వద్ద తరువాయి 2లో..





# రివర్స్ టెండరింగ్‌తో చరిత్ర సృష్టించాం

**పోలవరం పూర్తి చేస్తే.. మీ పార్టీని మూసేస్తారా?**

**అర్థంపర్థం లేని విమర్శలొద్దు**

**టీడీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారు**

**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్**

తాడేపల్లి: పోలవరం హెడ్‌వర్క్స్, జలవిద్యుత్ కేంద్రం పనుల రివర్స్ టెండరింగ్‌తో సుమారు రూ. 780 కోట్లు ఆదా చేసి చరిత్ర స ృష్టించామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. దివంగత మహానేత వైఎస్సార్ మానస పుత్రిక అయిన పోలవరాన్ని గడువులోగా పూర్తి చేస్తామన్నారు. మంగళవారం తరువాయి 2లో..

## ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గంలో
# కోశాధికారిగా ఎస్.ఆర్. గోపీనాథ్ రెడ్డి

- వస్త్ర వ్యాపార, క్రీడా, ఆధ్యాత్మిక, సేవా రంగాల్లో మంచి విశేష గుర్తింపు
- క్రికెట్‌లో గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులకు ప్రోత్సాహాన్నందిస్తా
- ఎస్.ఆర్. అధినేత గోపీనాథ్ రెడ్డి



విశాఖపట్నం సిటీ : ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని తాజాగా ప్రకటించింది. ఇందులో ఎసిఎ చైర్మన్‌గా అరబిందో ఫార్మాస్యూటికల్స్ డైరెక్టర్ శరత్చంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఉత్తరాంధ్రకు చెందిన వాణిజ్యవేత్త, ఎస్.ఆర్. షాపింగ్ మాల్ అధినేత ఎస్.ఆర్.గోపీనాథ్ రెడ్డి కోశాధికారిగా ఎన్నుకోబడ్డారు. సోమవారం ఎసిఎ ఎన్నికల గడువు ముగియడంతో వీరితో పాటు కార్యదర్శిగా దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షుడుగా యాచేంద్ర, జాయింట్ సెక్రటరీగా రామచంద్రరావు, కౌన్సిలర్‌గా ధనుంజయరెడ్డిలను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి భన్వర్‌లాల్ మీడియాకు తెలిపారు. ఎసిఎ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని క్రికెట్ అకాడమీలను ప్రోత్సహించి ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసే దిశగా ఈ నూతన కార్యవర్గం పనిచేయనుంది. రాష్ట్రంలోని కడప, మంగళగిరి, విజయనగరం అకాడమీల్లో పురుషుల విభాగం, గుంటూరులో మహిళా విభాగం క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేలా ఎసిఎ కమిటీ పనిచేయనుంది. బిసిసిఐకు అనుసంధానంగా ఎసిఎ కమిటీ పని చేయనుంది. ఎపిలో జరిగే టెస్ట్ క్రికెట్ పోటీలు, రంజీ ట్రోఫీ, ఐపిఎల్ వంటి పోటీలకు వీరి సారధ్యంలో నిర్వహణ పనులు జరుగనున్నాయి. రాష్ట్రం నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి అండర్-14, 16, 19 విభాగాల్లో అత్యుత్తమ శిక్షణ కల్పించి జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ఈ కమిటీ కృషి చేస్తుంది. అంతేకాకుండా బిసిసిఐ కార్యవర్గ ఎంపికలో ఎసిఎ కార్యవర్గం నుంచి ఒకరికి చోటు దక్కే అవకాశం కూడా ఉంది. ఎసిఎ నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ఎన్నికైన శరత్ చంద్రారెడ్డి ఫార్మా రంగంలో ఎంతో పేరుగాంచారు. క్రీడల తరువాయి 2లో..

### సీఎంఆర్‌లో దసరా, దీపావళి సెలబ్రేషన్స్

వార్త 8వ పేజీలో..




### గాయని గార అరుణ అస్తమయం

వార్త 4వ పేజీలో..



### తల్లిదండ్రులే నిజమైన రోల్‌మోడల్స్

ఎన్‌ఎస్‌ఎస్ స్వర్ణోత్సవ సభలో వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి

వార్త 8వ పేజీలో..




# అమితాబ్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

- మూడు 'పద్మాల' గ్రహీత
- కుటుంబమంతా సినీరంగానికే అంకితం
- 'బిగ్‌బీ'పై ప్రశంసల జల్లు



న్యూఢిల్లీ: సినీ పరిశ్రమకు చేసిన విశిష్ట సేవలకు గాను ప్రతిష్ఠాత్మక 'దాదాసాహెబ్ ఫాల్కే' అవార్డు దక్కడంపై బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకూ అమితాబ్ బచ్చన్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఐదు దశాబ్దాలుగా వివిధ భాషల్లో నటిస్తూ ఇప్పటికీ అలుపెరుగని నటుడిగా ఆయన కృషి అనితర సాధ్యమని వివిధ వర్గాల ప్రజలు సైతం ఆయనపై ప్రశంసల జల్లులు కురిపి స్తున్నారు. నటుడుగా, నిర్మాతగా, టెలివిజన్ హోస్ట్‌గా, అడపాదడపా నేపథ్యగాయకుడిగా బహుముఖ ప్రతిభ చూపించిన అమితాబ్ బచ్చన్, రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. ఇందిరా గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడుగా కూడా ఆయనకు పేరుంది. 1970 దశంలో 'జంజీర్', 'దీవార్', షోలే' వంటి చిత్రాలతో ఆయన 'యాంగ్రీ యంగ్‌మన్'గా ఒక్కసారిగా వెలిగిపోయారు. తరువాయి 2లో..

## విశాఖపట్నం,అనంతపురం కేంద్రంగా భవిష్యత్‌లో ఐ.టీ పారిశ్రామికాభివృద్ధి

**పెట్టుబడులే లక్ష్యంగా బెంగళూరులో పర్యటన**

**బిజినెస్ అవుట్ రీచ్ ప్రోగ్రామ్‌నకు హాజరు**

**పారిశ్రామికాభివృద్ధే ధ్యేయంగా పారిశ్రామికవేత్తలు, సంస్థల ప్రతినిధులతో మంత్రి చర్చలు**

**పెట్టుబడులు ఆకర్షించే ఐ.టీ, ఇండస్ట్రీ పాలసీ విధానాలకు కసరత్తు**

**పరిశ్రమలు, వాణిజ్య, ఐ.టీ శాఖ మంత్రి గౌతమ్ రెడ్డి**



బెంగళూరు: పెట్టుబడులను ఆకర్షించే పారదర్శక ఐ.టీ, పారిశ్రామిక విధానాల రూపకల్పనకోసం పరిశ్రమలు, వాణిజ్య, ఐ.టీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. బెంగళూరులోని కాన్రాడ్ హోటల్ లో నిర్వహించిన బిజినెస్ ఔట్ రీచ్ ప్రోగ్రామ్‌లో దిగ్గజ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రి వారికి తరువాయి 2లో..

## తాడేపల్లికి చేరుకున్న ఏపీ సీఎం వైఎస్ జగన్

కృష్ణా జిల్లా : ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హైదరాబాద్ పర్యటనను ముగించుకొని గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి తాడేపల్లికి చేరుకున్నారు.

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కే చంద్రశేఖరరావు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మధ్య ప్రగతిభవన్‌లో సుమారు నాలుగు గంటల పాటు భేటీ కొనసాగిన విషయం తెలిసిందే.

వీలైనంత తక్కువ భూసేకరణతో, తక్కువ నష్టంతో గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం, జలాల తరలింపు, నీటి వినియోగం వంటి రెండు రాష్ట్రాలకు సంబంధించిన అనేక అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు.






# ధ్రువపత్రాల పరిశీలనకు పగడ్బందీ ఏర్పాట్లు




- తగిన ఏర్పాట్లు నోడల్ అధికారులు చూసుకోవాలి
- నిరంతర ఇంటర్నెట్ సదుపాయం కల్పించాలి
- జిల్లా కలెక్టరు వినయ్ చంద్

విశాఖపట్నం: గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ నియామకాలకు ఈనెల 25, 26 తేదీల్లో నిర్వహించే ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 19 కేటగిరీలకు చెందిన 10,868 ఉద్యోగాలకు,ఈ నెల మొదటి వారంలో రాత పరీక్షలు నిర్వహించారు అన్నారు. వివిధ కేటగిరీల్లో అర్హత సాధించిన వారికి బుధ గురువారాల్లో, నాలుగు ప్రధాన కేంద్రాలలో జిల్లా పరిషత్ కార్యాలయం, డా. ఎల్. బుల్లయ్య కళాశాల, రేసపువానిపాలెం, కృష్ణ కళాశాల, మద్దెలపాలెం, సోఫియా జూనియర్ కాలేజ్, జ్ఞానాపురంలో ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందన్నారు. వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు వారికి సంబంధించిన ఉద్యోగాలకు సంబంధించి సర్టిఫికెట్ల పరిశీలనకు తగిన ఏర్పాట్లు నోడల్ అధికారుల సమన్వయంతో చేయాలన్నారు. కేంద్రాల్లో తాగునీరు పారిశుధ్యం, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, వారితో వచ్చే వారికి భోజనం, అల్పాహారం విక్రయించే క్యాంటీన్‌లను, టెంట్లు షామియానాలు కుర్చీలు ఉండాలన్నారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులకు పూర్తి సమాచారం తెలిసేలా హెల్ప్ డెస్క్‌లను, బోర్డులను పెట్టాలన్నారు. ప్రతి నోడల్ కేంద్రంలో వైద్యశిబిరం నిర్వహించాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేటట్లు చూడాలని ఆదేశించారు. బిఎస్‌ఎన్‌ఎల్ అధికారుల తోడ్పాటుతో నిరంతర ఇంటర్నెట్ సదుపాయం, ప్రతి కౌంటర్ తరువాయి 2లో..



ఆంధ్రావిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డిని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఉప్పాడ సూరిబాబు (ఎక్స్ వైస్ ఎంపీపీ, ఆనందపురం) మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జె.సునీల్‌రెడ్డి, వర్ధ సంగం ప్రెసిడెంట్ సాగర్‌నగర్ జి.దోసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టును వెంటనే పునర్నిర్మాణం చేపట్టాలి

## సీపీఎం నాయకులు కిల్లో సురేంద్ర



అనంతగిరి : అరకులోయ నియోజక వర్గం, డుంబ్రిగుడ మండలంలోని ఇటీ వల కురిసిన భారీ వర్షాలకు డుంబ్రిగుడా మండలంలోని లైగండా పంచాయితీ ఇసుక గరువు గ్రామము వద్ద రోడ్ కాల్వర్ట్ భారీగా కోతకు గురైనది. నాణ్యత లేకుండా గుత్తేదారు నిర్మాణం వలన 2 ఏళ్ళు కూడా గడవకుండా కల్వర్ట్ కోతకు గురైనది. అందు వలన వాహనాలు రాకపోకలు అవడం లేదు. గుంటసీమ బస్సు కూడా ఆపే శారు. రోడ్డు పూర్తిగా కోతకు, గురైతే లైగండా. పంచా యతీ తూటాంగి, ఆర్మ, గుంట గన్నెల, గుంటసీమ, రంగిలిసింగి, పంచాయితీ కు చెందిన 20 గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. తక్ష ణమే అధికారులు జోక్యం చేసుకుని కల్వర్ట్ నిర్మించి ప్రజలకు మేలుచేయాలని కోరుతూ సిపిఎం రాష్ట్రకమిటి సభ్యుడు కీల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఎం నాయకులు పి.దొన్ను పాల్గొన్నారు.

## సమతా కళాశాలలో

# మెగా ఉచిత దంతవైద్య శిబిరం




విశాఖపట్నం : ఎన్ఎస్ఎస్ గోల్డెన్ జూబ్లీ సంద ర్భంగా సమతా కళాశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఇందులో భాగంగా పార్థ డెంటల్ క్లినిక్ డాక్టర్ రమ్య విద్యా ర్థులకు దంత పరీక్షలు నిర్వహించి దంతముల ప్రాము ఖ్యత గురించి వివరించి వైద్యం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఎస్ విజయ రవీంధ్ర మరియు డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు ఎన్ఎస్ఎస్ యూనిట్ పీవోలు జి.వెంకటేశ్వరరావు, డాక్టర్ బి.రాజేష్ కుమార్ మరియు అధ్యాపకులు మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు 200 మంది పాల్గొన్నారు.

# రైలు కింద పడి చోంపి యువకుడు దుర్మరణం





అరకులోయ : అరకు మండలం చోంపి గ్రామానికి చెందిన బడ్నయిని జిన్ను( 20) రాత్రి 11 గంటల ప్రాంతంలో చోంపి రైల్వే గేటు దగ్గర రైలు కింద బుర్ర పెట్టి మృతి చెందాడు. విషయనికి వెళితే నిన్న సాయంత్రం 6.30 గం.ల ప్రాంతంలో భార్య, భర్తలు కలిసి అరకులోయ పట్టణం నుండి స్వాగ్రామము చోంపికి వెళ్ళారు. వెళ్లి తర్వాత రాత్రి 10 గంటల ప్రాంతంలో మళ్ళీ ఎందుకు రైల్వే గేటు దగ్గర వచ్చి వుండేడో, తెలియదని కొంతమంది చుసీనోల్లు అన్నారు. అయితే రాత్రి 11 గంటల ప్రాంతంలో రైలు కింద బుర్ర పెట్టి చనిపోయాడని పలు వురుకు సందేహం దీనిపై పలు అనుమానాలు గా ఉందని స్థానికులు కొంతమంది అంటున్నారు.

# డెంగ్యూ రోగిని సందర్శించిన జిల్లా మలేరియా అధికారిణి దేవి



నర్సీపట్నం : మున్సిపాలిటీ పరిధిలోని గత కొద్ది రోజులుగా జరుగుతున్న సంచార డెంగ్యూ మలేరియా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న బృందాన్ని జిల్లా మలేరియా అధికారిణి దేవి సందర్శించారు. కొత్త వీధిలో డెంగీ తో బాధపడు తున్న రోగిని ఆమె సందర్శించారు. మున్సిపాలిటీ పరిధిలోని చెత్తతో పేరుకుపోయిన కాలువల విషయమై మున్సిపల్ అధికారులతో ఆమె సమా వేశమయ్యారు. అనంతరం కమిషనర్ కృష్ణ వేణితో ఫోన్లో మాట్లాడారు. ఇంటి చుట్టు పక్కల యాంటీ లార్వా ఆపరేషన్స్ నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఆమెతో పాటు ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వెన్నయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యవతి, బృందం లోని (యంయండిపి)హెల్త్ అసిస్టెంట్లు జి జయ కుమార్, కె.ఈశ్వరరావు, ఆర్.వి.శ్రీనివాస హెచ్.వి, ఏయన్‌ఎంలు, ఆశా, అంగన్వాడీలు, ఇతర ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అందరికీ పౌష్టికాహారం అందాలని నర్సీపట్నం ఐసిడియస్ సీడీపీఓ జి.వి.రమణి అన్నారు. బొడ్డేపల్లిలోని ఒక కేంద్రంలో సామాజిక తనిఖీ నిర్వహించామని తెలిపారు.

## సుఖీభవ బృందావన్ సంస్థ

# నిజాయితీగానే పనిచేస్తోంది




విశాఖటప్నం : సుఖీభవ బృందావన్ బిల్డర్స్ సంస్థ పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరలో ఇళ్లను నిర్మించి ఇస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు బిల్డర్ శంకర్ తెలిపారు. వీ జేఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల తమ సంస్థ పై వచ్చిన తప్పుడు ఆరోపణలను ఖండించారు. తమ సంస్థకు సుమారు పది వేలకు పైగా కస్టమర్లు ఉన్నారన్నారు. స్వతహాగా తాను విశాఖవాసి నని పేర్కొన్నారు. తమ సంస్థ సుఖీభవ బృందావన్ బిల్డర్స్ నిర్మించే ప్రతి ప్రాజెక్టులో అన్ని వసతులను కస్టమర్లకు అందిస్తున్నామన్నారు. కానీ ఇటీవల కొన్ని పత్రికల్లో వచ్చిన అవాస్తవాలు తనను కలచివేసిందన్నారు. ఎవరైనా సరే తమ సంస్థ చేపట్టే హౌసింగ్ ప్రాజెక్టులను పరిశీలించుకోవచ్చన్నారు. పరిశీలించిన తర్వాతే ఎటువంటి ఆరోపణలు అయినా చేయాలే తప్ప, నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయ పోరాటం దిశగా ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



*గ్రేటర్ విశాఖ 27వ వార్డు డాబా గార్డెన్స్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దొడ్డి బాపు ఆనంద్ ఆధ్వర్యంలో బూత్ ప్రెసిడెంట్లు, కార్యకర్తలకు 27వ వార్డులో సమస్యలు పరిష్కారం కొరకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రజాదర్బార్ కార్యక్రమం ఈనెల 28న ఉదయం 8 గంటల నుండి 10.30 నిమిషాల వరకు ఎల్లమ్మ తోట గుడి దగ్గర, మరియు 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు భీమ్ నగర్ ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించి బూత్ ప్రెసిడెంట్ కి మరియు కార్యకర్తలకు కరపత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమాదేవి, గారి రాంబాబు, కర్రీ ధనలక్ష్మి, నవీన్ భవాని ,దలై శ్రీను, మహమ్మద్ ఇలియాస్, సతీష్, లక్ష్మణ్ రావు, యాసీన్, అప్పలరాజు, రమణ, కృష్ణ, కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.*



విఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావును కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న 35వ వార్డు వైఎస్ఆర్ సీపీ నాయకుడు యర్రంశెట్టి శ్రీనివాస రావు. చిత్రంలో వై. జగదీష్, ఇసుకపల్లి వెంకటేశ్వరరావు, బంగారు ఈశ్వరరావు, పీలాపు మోహన్, డి. చిన్నారావు, కవ్వాడి లక్ష్మి, లక్ష్మి, డి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



**ఇందిరానగర్ వన్ గ్రామంలో మంగళవారం కమ్యూనిటీ హాల్‌లో గౌరవనీయులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకంలో భాగంగా 37వ వార్డు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడ్డేటి నాగేశ్వరరావు (నాగు) ఆధ్వర్యంలో ఆటోరిక్షా డ్రైవర్ల సోదరులనుంచి 10,000 ఆర్థిక సహాయం అప్లికేషన్లు జివియంసి సిబ్బందికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రెసిడెంట్ పి గణేష్, పి గోపికన్వీనర్, పి.అప్పారావు ఇతర నాయకులు పాల్గొన్నారు.**

మొదటి పేజీ తరువాయి

## ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గంలో

# కోశాధికారిగా ఎస్.ఆర్. గోపీనాథ్ రెడ్డి

పట్ల ఆయనకున్న మక్కువ, ఆయన సంస్థల నుంచి అందించే ప్రోత్సాహాలు ఎన్నో ఉన్నాయి. ఎసిఎకు ఏకగ్రీవంగా ఆయన ఎన్నిక కావడం పట్ల పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా వస్త్ర, వ్యాపార రంగంలో ఉత్తరాంధ్రలోనే అతి పెద్ద షాపింగ్ మాల్స్‌ను నిర్వహిస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన ఎస్.ఆర్. షాపింగ్ మాల్ ఎం.డి. ఎస్.ఆర్. గోపీనాథ్ రెడ్డి ఎసిఎ ఎన్నికల్లో కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్. అధినేత గోపీనాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ క్రీడారంగం తోడ్పాటుకు తమ సంస్థ ఎప్పటి నుంచో కృషి చేస్తుందన్నారు. వాణిజ్య విభాగంలో విస్తరించడంతో పాటుగా సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాలుపంచుకుంటున్నామని అన్నారు. ప్రస్తుతం ఎసిఎ కోశాధికారిగా ఎన్నిక కావడం మరింత సంతోషాన్నిచ్చిందన్నారు. రాష్ట్రంలో క్రికెట్ క్రీడను మరింత ప్రోత్సహించేలా, గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులను వెలికితీ సేలా తనవంతుగా నిరంతరం కృషి చేస్తానని గోపీనాథ్ రెడ్డి వివరించారు.

## కె.జి.హెచ్... పేదవారి దేవాలయం

ఏర్పాటు చేసిన ఆర్.ఓ. ప్లాంట్ ఒకటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిడ్నీలకు సంబంధించిన రోగులు తాగునీరుకు కిందకు వెళ్లి తీసుకొని రావడం ఇబ్బందిగా ఉందని, వారికి ఈ ప్లాంట్ ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని పేషెంట్లు, అటెండెంట్లు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎం.పి. విజయసాయిరెడ్డికి జిల్లా తరపున, మంత్రి తరపున ధన్యవాదములు తెలిపారు. సూపర్ స్పెషాలిటీ బ్లాక్ ను 30 కోట్ల రూపాయలతో నిర్మించారు కాని ఈ బ్లాక్ కు ఏ పేరు పెట్టలేదని, ఈ బ్లాక్ కు పేషెంట్లు, అటెండెట్లు రావాలన్నా, వెల్లాలన్న చెప్పుకోడానికి పేరులేదని, ప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నారని, అందుకు ఈ బ్లాక్ కు డా.వై.యస్.ఆర్. సూపర్ స్పెషాలిటీ బ్లాక్ అని నామకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ అర్జునను ఆదేశించారు. ప్రైవేట్ సూపర్ స్పెషాలటీ హాస్పిటల్స్ కంటే అన్ని రకాలుగా మెరుగ్గా కె.జి.హెచ్.ను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన వివరించారు. పేదవారికి వైద్యం అందాలని డా. వై.యస్. రాజశేఖర రెడ్డి కన్న కలలను నిజం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి నిజం చేసేందుకు విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ పి.వి. సుధాకర్, ఆర్.ఎం.ఓ.లు కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, అంజిబాబు, సాధన, నెఫ్రాలజీ హెచ్.ఓ.డి. ప్రసాద్, ఇందిరాదేవి, ఎనస్తీషియా హెచ్.ఓ.డి. సత్యనారాయణ, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రివర్స్ టెండరింగ్‌తో చరిత్ర సృష్టించాం

తాడేపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరానికి సంబంధించి చంద్రబాబు హయాంలో ఇష్టారీతిన టెండర్లు ఇచ్చారని ఆరోపించారు. అయితే, తమ ప్రభుత్వం పారదర్శకంగా ముందుకు వెళ్తుంటే.. టీడీపీ నేతలు భయంతో వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. దోచుకున్నదంతా బయటపడుతుందనే భయంతో రకరకాలుగా మాట్లాడుతున్నారని అనిల్ కుమార్ విమర్శించారు. 12.6 శాతం తక్కువతో పనులు చేసేందుకు మేఘా సంస్థ ముందుకొస్తే.. దానిని జీర్ణించుకోలేక టీడీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా మంత్రి ఏమన్నారంటే.. 'చంద్రబాబుతో సహా టీడీపీ నేతలంతా కమీషన్ల కోసం పని చేశారు. పోలవరం రివర్స్ టెండరింగ్ అనేది ఒక గొప్ప నిర్ణయం. ఈ నిర్ణయాన్ని ప్రతిపక్ష నేతలు మెచ్చుకోవాల్సింది పోయి అర్థంపర్థం లేకుండా విమర్శలకు దిగుతున్నారు. పోలవరాన్ని తాము చెప్పిన సమయానికే పూర్తి చేస్తే టీడీపీని మూసే?స్తారా? పోలవరమే కాదు వెలిగొండ వంటి ప్రాజెక్టులపై కూడా రివర్స్ టెండరింగ్‌కు వెళతాం. రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తాం. పోలవరం ఎత్తు తగ్గిస్తున్నారని విష ప్రచారం చేస్తున్నారు. అలాంటిదేమీ లేదు. విష ప్రచారాన్ని ప్రజలు నమ్మరు. అధిక ధరలకు టెండరింగ్ వేస్తే కట్టబెట్టినట్లా.. లేక తక్కువ ధరలకు టెండరింగ్ వేసి డబ్బు ఆదా చేస్తే కట్టబెట్టినట్లా?' ఇప్పటివరకు రివర్స్ టెండరింగ్ వల్ల రూ. 780 కోట్ల ఆదా అయింది. ఇంకా ఆదా అవుతుంది. మీరు బాగా పనిచేస్తుందని చెప్పే నవయుగ టెండర్లలలో ఎందుకు పాల్గొనలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రివర్స్ టెండరింగ్ నిర్ణయానికి మేము గర్వపడుతున్నాం' అని అనిల్ కుమార్ యాదవ్ అన్నారు.

### సీబీఐ కోర్టుకు హాజరైన మంత్రి బొత్స

జర్మన్ కార్ల కంపెనీ ఫోక్స్ వ్యాగన్ ఉమ్మడి ఏపీలోని విశాఖపట్నంలో ఫ్యాక్టరీ స్థాపించేందుకు ముందుకొచ్చింది. మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న వశిష్ట వాహన్‌కు రాష్ట్ర ప్రభుత్వం 11 కోట్ల రూపాయలు చెల్లించడంపై అప్పట్లో దుమారం రేగింది. కేసు దర్యాప్తు పూర్తి చేసిన సీబీఐ 3 వేల పేజీల చార్జ్‌షీట్ దాఖలు చేసింది.

ఈ వ్యవహారం అప్పట్లో రాజకీయంగా దుమారం రేపింది. ప్రభుత్వ పెద్దల అవినీతి బాగోతం వల్లే కార్ల కంపెనీ రాష్ట్రానికి రాలేదంటూ విపక్షాలు ఆరోపణలు గుప్పించాయి. అప్పటి భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న బొత్స సత్యనారాయణపై కూడా అవినీతి ఆరోపణలు వచ్చాయి. దీంతో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం కేసును సీబీఐకి అప్పగించింది.

## అమితాబ్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

అప్పటి నుంచి నేటి వరకూ ఆయన మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోలేదు. 'డాన్', 'కూలీ' , 'అగ్నిపథ్', 'సర్కార్', 'బ్లాక్', 'పా' వంటి ఎన్నో హిట్ చిత్రాల్లో ఆయన నటించారు. ఆయన కుటుంబమంతా సినీరంగానికే అంకితమైంది. తండ్రి హరివంశ్ రాయ్ బచ్చన్ ప్రముఖ కవి కూడా. భార్య జయాబచ్చన్, కుమారుడు అభిషేక్ బచ్చన్, కోడలు ఐశ్వర్యారాయ్ బాలీవుడ్‌లో రాణించారు.

మూడు 'పద్మాలూ' ఆయనివే...

భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'పద్మ' అవార్డులు మూడింటిని అందుకున్న ఘనత అమితాబ్ సొంతం. 1984లో 'పద్మశ్రీ', 2001లో 'పద్మభూషణ్', 2015లో 'పద్మ విభూషణ్' అందుకున్నారు. ఫ్రాన్స్ ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారమైన 'నైట్ ఆఫ్ ది లీజియన్ ఆఫ్ హానర్'తో గౌరవించింది.

## ధ్రువపత్రాల పరిశీలనకు పగడ్బందీ ఏర్పాట్లు

దగ్గర కంప్యూటరు, జిరాక్సు, ఫోటోగ్రఫీ ఏర్పాటు చేయాలన్నారు. కౌంటర్ల దగ్గర గజిటెడ్ అధికారులను సహాయకులుగా సమర్థులైన అధికారులను నియమించాలన్నారు. స్పోర్ట్సు కోటా, వికలాంగుల కోటా కు సంబంధించి ఆయా శాఖల మార్గదర్శకత్వాల ఆధారంగా పరిశీలన చేయవలసి ఉంటుంది అన్నారు.

జాయింట్ కలెక్టర్ శివ శంకర్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ కార్యాలయంలో విఆర్వో గ్రేడ్ 2, గ్రామ సర్వేయరు గ్రేడ్-3 పోస్టుల వారికి, బుల్లయ్య కళాశాలలో వార్డు సెక్రటేరియట్ ఉద్యోగాలకు, కృష్ణా కళాశాలలో పంచాయతీ సెక్రెటరీ, పోలీసు, వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య, పశు, పట్టు సహాయకుల ఉద్యోగాలకు పరిశీలన జరుగుతుందని వివరించారు.

ఈ సమావేశంలో నోడల్ అధికారులయిన జె సి ఎల్ శివశంకర్, జీవీఎంసీ కమిషనర్ డా. జి.సృజన, జెసి 2 ఎన్ వి సూర్యకళ, డిఆర్డిఏ పిడి వి. విశ్వేశ్వరరావు లతో పాటు ఏపీపీఎస్సీ పరిశీలకులు ప్రసాద్, జడ్పీ సీఈవో రమణమూర్తి జె.డి అగ్రికల్చర్ శ్రీశైలం డి ఎంఅండ్ హెచ్ వో డా. తిరుపతిరావు, డిఇఓ లింగేశ్వర రెడ్డి, డి పి ఓ కృష్ణకుమారి డి ఎస్ ఓ లు శివ ప్రసాద్, నిర్మలాబాయి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### విశాఖపట్నం,అనంతపురం కేంద్రంగా భవిష్యత్‌లో ఐ.టీ పారిశ్రామికాభివృద్ధి

స్పష్టం చేశారు. నవరత్నాల అమలు, అవినీతి రహిత పాలన, రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమం అందిస్తూ కొన్ని రోజుల్లోనే ప్రభుత్వం ప్రజల్లో మంచి పేరు తెచ్చుకుందని మంత్రి వెల్లడించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా మంగళవారం వివిధ పరిశ్రమలు, సంస్థల ప్రతినిధులతో మంత్రి వరుసగా భేటీ అయ్యారు. ఏపీలో వాణిజ్య విస్తరణ దిశగా ఐటీ దిగ్గజం టీసీఎస్ సంస్థ ప్రతినిధులు సునీల్ దేశ్ పాండే, నీత మంత్రితో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లోని సానుకూలతలు, పెట్టుబడుల అవకాశాలను బట్టి మరిన్ని పెట్టుబడులు ఏపీలో పెట్టాలని , వ్యాపారాన్ని విస్తరించవలసిందిగా మంత్రి మేకపాటి టీసీఎస్ ప్రతినిధులను కోరారు.

సుపరిపాలన, పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాలన సాగుతుండడంతో ఏపీవైపు పారిశ్రామికవేత్తల చూపు మళ్లిందని సంస్థల ప్రతినిధులతో మంత్రి అన్నారు . ప్రపంచమంతటా అన్ని సంస్థలు, రంగాలలో ఉన్న ఉద్యోగులను తొలగిస్తున్న తరుణంలో ప్రభుత్వంలోకి వచ్చిన 3 నెలలోనే 5 లక్షల మందికి ఉద్యోగాలివ్వడం ముఖ్యమంత్రి జగన్ నాయకత్వపటిమకు నిదర్శనమన్నారు. ఏపీలో అనంతపురం, విశాఖపట్నం కేంద్రంగా భవిష్యత్ లో పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రి మేకపాటి తెలిపారు. అనంతరం అక్టోబజ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో సమావేశమై వాణిజ్యపరమైన అంశాలపై చర్చలు జరిపారు. భవిష్యత్ లో ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చేందుకు గల ఇండస్ట్రీ, ఐ.టీ పాలసీ ప్రతిపాదనలపై పీడబ్ల్యూసీ (ప్రైస్ వాటర్ కూపర్స్) సంస్థ ప్రతినిధులు రాకేశ్, శ్రీరామ్ లతో మంత్రి మేకపాటి చర్చించారు. సౌకర్యాలు, సేవలందించే పేరున్న హోటల్ హిల్టన్ ప్రతినిధి మంత్రితో సమావేశమయ్యారు. ఏపీలో హోటళ్ల ఏర్పాటుకు గల అవకాశాలను, ఆంధ్రప్రదేశ్ విశిష్ఠతను మంత్రి వివరించారు. కన్వెన్షన్ సెంటర్లు, హోటళ్ల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని ఆ సంస్థ ప్రతినిధి మంత్రితో అన్నారు. కర్ణాటకలోని బెంగళూరులో విశ్వ అపెరల్ గార్మెంట్ ఎక్స్ పోర్టర్ సంస్థ ప్రతినిధులు మంత్రి మేకపాటితో భేటీ అయ్యారు. ఎగుమతులు, వాణిజ్యం తదితర అంశాలపై ఆ సంస్థ ప్రతినిధి మైథిలి మంత్రితో చర్చించారు.

ఉత్సాహంగా జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల

## వాలీబాల్, సాఫ్ట్‌బాల్ జట్లు ఎంపిక



చోడవరం: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల బాలబాలికల వాలీబాల్, సాఫ్ట్‌బాల్ పోటీల ఎంపిక కార్యక్రమం మంగళవారం ఉత్సాహంగా సాగాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజర్ రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వివిధ జూనియర్ కళాశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. వాలీబాల్ పోటీలకు బాలుర విభాగంలో 35 కళాశాలలకు చెందిన 300 మంది పాల్గొనగా 16 మందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయగా, బాలికల విభాగంలో 20 కళాశాలలకు చెందిన 80 మంది క్రీడా కారిణిలు పాల్గొనగా 16 మందిని ఎంపిక చేశారు. అలాగే సాఫ్ట్ బాల్‌కు సంబంధించి 13 మందిని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన వారు పశ్చిమ గోదావరి జిల్లా నారాయణపురంలో అక్టోబరు 15 నుంచి 18 వరకు జరిగే పోటీలలో విశాఖ జిల్లా తరపున పాల్గొంటారన్నారు. అలాగే సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన వారు అక్టోబరు 6 నుంచి 9 వరకు జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

***26న కబడ్డీ, బాల్ బ్యాట్‌మెంటన్ క్రీడాకారుల ఎంపిక:***
చోడవరం పంచాయతీ శివారు గాంధీ గ్రామం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఈ నెల 26 గురువారం ఉదయం 8.30 గంటల నుంచి జూనియర్ కళాశాలల కబడ్డీ, బాల్ బ్యాట్‌మెంటన్ జిల్లా జట్లను ఎంపిక చేయనున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజర్ రాంబాబు తెలిపారు. ఆశక్తిగల క్రీడా కారులు పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## నవంబర్ తొలివారంలో ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్

- ప్రమాద బీమా పాలసీ చెల్లించేందుకు ఏర్పాట్లు
- ఫీజు రాయితీపై అభ్యంతరాలుంటే తెలియజేయండి




విశాఖపట్నం : వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్, సిఎంఆర్ ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్‌ను నవంబర్ తొలివారంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్. దుర్గారావులు తెలిపారు. మంగళవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వీరు మాట్లడుతూ విశాఖ స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ సహకారంతో ఈ మీట్‌ను నిర్వహిస్తామన్నారు. పోర్టు-రైల్వే స్టేడియంలో ఈ మ్యాచ్‌లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇండోర్ గేమ్స్‌ను ఆయా కేటగిరీలవారిగా జరుపుతున్నామన్నారు. నిరంతరం సమాజాభివృద్ధి కోసం పాటుపడే జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లుతో పాటు అన్ని వర్గాల వారికి ఈ క్రీడల వల్ల మానసిక ప్రశాంతతతోపాటు శారీరక దేహదారుఢ్యం మెరుగుపడుతుందన్నారు. టోర్నీచైర్మన్‌గా ఎస్. దుర్గారావు వ్యవహరిస్తారని, కో-చైర్మన్‌లుగా ఉపాధ్యక్షులు, మిగిలిన సభ్యులు కొనసాగుతారన్నారు. ప్రమాద భీమా పాలసీని విజెఎఫ్ సభ్యులుకి చెల్లించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీల విషయంలో ఎటువంటి అభ్యంతరాలున్నా ప్రెస్‌క్లబ్ కార్యాలయం పనివేళల్లో సంప్రదించవచ్చునన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజ్ పట్నాయక్, టి.నానాజి, కోశాధికారి పి.ఎన్.మూర్తి, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## 1,500 హెక్టార్లలో వరినాట్లు

యలమంచిలి రూరల్ : కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు యలమంచిలి మండల పరిధిలో ఖరీఫ్ వరినాట్లు ఊపందుకున్నాయి. వ్యవసాయ కూలీలకు చేతినిండా పని దొరుకుతుంది. మండలంలో వరి సాధారణ విస్తీర్ణం 2,139 హెక్టార్లు కాగా ఇప్పటి వరకు 1,500 హెక్టార్లలో నాట్లు పూర్తయ్యాయని వ్యవసాయాధికారిణి స్వప్న చెప్పారు. శారదానది ఆయకట్టు శివారు ప్రాంతాల్లో నాట్లు వేస్తున్నారన్నారు. నెలాఖరులోగా వంద శాతం నాట్లు పూర్తవుతాయన్నారు. పలు చోట్ల ముదురు నారు వేస్తున్నందున కుదుళ్లు దూరంగా వేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు. తెగుళ్లు సోకకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## 18న జాతీయ దేశభక్తి బృందగాన పోటీలు

విశాఖపట్నం: భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేందుకు గాను అక్టోబర్ 18వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ద్వారకానగర్‌లో గల పబ్లిక్ లైబ్రరీ సమావేశ ప్రాంగణంలో విశాఖ జిల్లా స్థాయిలో జాతీయ దేశభక్తి బృందగాన పోటీలను నిర్వహించనున్నామని భారతీయ వికాస్ పరిషత్, విశాఖ నగర శాఖ ప్రోగ్రామ్ కన్వీనర్ ఎం.వి.రాజశేఖర్ పేర్కొన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనవచ్చును. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు మాత్రమే సంబంధిత విద్యార్థినీ విద్యార్థులు ప్రవేశానికి అర్హులు. జాతీయ దేశభక్తి బృందగాన పోటీల్లో పాల్గొనదలచినవారు అక్కయ్యపాలెంలో గల వాగ్దేవి స్కూల్‌లో దరఖాస్తును పొంది దానిని నింపి మరలా అక్టోబర్ 13వ తేదీలోపు అక్కయ్యపాలెం వాగ్దేవి స్కూల్‌లో అందజేసి బృందగాన పోటీల దేశభక్తి గీతాల పాటల పుస్తకాన్ని పొందవలెను. ప్రవేశం ఉచితం. దరఖాస్తుకు ఎటువంటి రుసుమును చెల్లించనవసరం లేదు. బృందగాన పోటీలలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ప్రశంసాపత్రమును మరియు పాల్గొన్న పాఠశాలకు జ్ఞాపికను అందజేయ బడుతుంది. అక్టోబర్ 18వ తేదీన విశాఖ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న వారు భారత వికాస్ పరిషత్ నగర శాఖ సారథ్యంలో నవంబరు 3వ తేదీన విశాఖపట్నం సిరిపురం జంక్షన్ వద్ద గల వుడా చిల్డ్రన్స్ ఎరీనా సినిమా థియేటర్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి జాతీయ దేశభక్తి బృందగాన పోటీల్లో పాల్గొంటారు. పాల్గొనదలచినవారు మరిన్ని వివరముల కొరకు 98495 82405, 92466 22563 సెల్ నెంబర్లనందు సంప్రదించ వలెను. నగరానికి చెందిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు (తాతాజీ) రాష్ట్ర స్థాయి జాతీయ దేశభక్తి బృందగాన పోటీలకు కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారని ఎం.వి.రాజశేఖర్ పేర్కొన్నారు.

## జీవావరణం పరిఢవిల్లేందుకు కృషి చేద్దాం




విశాఖపట్నం: ప్రపంచ వ్యాప్తంగా "గ్లోబల్ హీటింగ్" అనే పదం పెద్ద ఎత్తున వినవస్తోంది. దీని గురించి మనందరికీ అవగాహన ఉండాలనే ఆలోచనతో "గ్లోబల్ క్లైమేట్ అవేరెనెస్ ప్రోగ్రామ్"ను విశాఖనగరంలో విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్నామని ఎక్స్‌టింక్షన్ రెబిలియన్ సంస్థ ప్రతినిధి ఎస్.రవికాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విశాఖ నగరంలోని కెడిపిఎమ్ హైస్కూల్‌లో గ్రీన్ క్లైమేట్ టీమ్, ఎక్స్‌టింక్షన్ రెబిలియన్ సంస్థలు విద్యార్థులకూ అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏ దేశంలోనూ లేని వాతావరణం, జీవవైవిధ్యం, పర్యావరణ పరిస్థితులు, జీవసమతుల్యత భారత్ సొంతం. వాతావరణం వేడెక్కిపోతున్న పరిస్థితిని దృష్టిలోనికి తీసుకుని ప్రపంచ వ్యాప్తంగా 18 దేశాలలో 985 నగరాల్లో గ్లోబల్ క్లైమేట్ ఎమర్జెన్సీని ప్రకటించాయి. ఇటువంటి పరిస్థితుల్లో మనమూ చైతన్యవంతులు కావాలనీ, మన పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. గ్రీన్ క్లైమేట్ టీమ్ వ్యవస్థాపకులు జె.వి.రత్నం మాట్లాడుతూ విభిన్న సంస్థలు సంయుక్తంగా భారత్‌లో భూపరిణామాలపై అధ్యయనం చేసి రానున్న ప్రమాదం గురించి సమగ్రమైన సమాచారాన్ని నివేదించాయన్నారు. పర్యావరణ మార్గదర్శి వైశాఖ సంస్థ కార్యదర్శి జె.రాజేశ్వరి మాట్లాడుతూ భారత్‌లోని చాలా భూమి, వివిధ రకాల పరిస్థితుల ప్రభావం వలన ఎడారిగాను, ఉపయోగకరం కానిదిగానూ మారిపోయిందన్న చేదు నిజం ప్రభుత్వ అధ్యయనాల ద్వారా వెలుగు చూసిందన్నారు. దీనిని దృష్టిలోనికి తీసుకుని ప్రతి ఒక్కరూ స్పందించాలి.

ఎక్స్‌టింక్షన్ రెబిలియన్ సంస్థ ప్రతినిది తన్వి మాట్లాడుతూ వాతావరణ మార్పులు, మానవ తప్పిదాల వలన ప్రపంచానికి పెనుముప్పు రాబోతోందన్నారు. కెడిపిఎమ్ విద్యా సంస్థ ప్రదాన ఉపాధ్యాయులు డి.ఎ.నాయుడు మాట్లాడుతూ తమ విద్యార్థులకు పర్యావరణ అంశాల పట్ల అవగాహన కలిగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో కెడిపిఎమ్ స్కూల్ టీచర్ శ్రీదేవి, ఇతర ఉపాధ్యాయులూ, విద్యార్థులూ, ట్రెండ్‌షెట్టర్స్ సంస్థ ప్రతినిది వివేక్ రాథోడ్, పిఎమ్‌వి కార్యకర్త జి. దేవీప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీకి పాల్పడిన ఇద్దరు నిందుతులు అరెస్టు

- ఎటిఎంకార్డు, నగదు, మొబైల్‌ఫోన్‌ను, స్కూటీని స్వాధీనం చేసుకున్న గాజువాక పోలీసులు



గాజువాక: స్టేషన్ పరిధిలో జగ్గు జంక్షన్ సమీపంలో వ్యక్తిని అడ్డగించి నగదు, స్కూటీ, ఎటిఎంకార్డు, మొబైల్‌పోన్ ను లాక్కొని పరారైన ఇద్దరు నేరస్తులను గాజువాక క్రైంపోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్దనుంచి ఒక ఎటిఎంకార్డు, నీలిరంగు స్కూటీ, నగదు, మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం గాజువాకపోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబందించిన వివరాలను క్రైం పోలీసులు తెలిపారు. వివరాలలోకి వెళితే......ఈ నెల 25వ తేదీన మద్యాహ్నం 12.30గం.లకు డ్రైవర్‌గా విదులు నిర్వహిస్తున్న కొన్న రాజు జగ్గు జంక్షన్ దగ్గర ఉన్న రేష్మా బార్‌కు వెళ్ళి తిరిగి వస్తున్న సమయంలో .గొంతువానిపాలెం ఆదర్శగ్రౌండ్ సమీపంలో నివాసం ఉంటున్న చిల్లా సూర్యనారాయణ(24), కలారి హరిశంకర్(25)లు అనే ఇద్దరు పాతనేరస్తులు పోర్టు రోడ్డులో సర్దార్ నెస్ట్ దగ్గర అడ్డగించి కొట్టి కొన్నరాజు వద్దనున్న ఎస్‌బిఐ ఎటిఎం కార్డు, రూ. 250నగదు, నీలిరంగు స్యూటీ, ఒప్పో మొబైల్‌ను లాక్కొన్ని పరారవడంతో బాధితుడు గాజువాక పోలీసులను ఆశ్రించాడు.

దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు క్రైం ఎడిసిపి క్రైం, ఏసిపీ క్రైం ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ పి.సూర్యనారాయణ ఎస్సైజి. వెంకటరావు పర్యవేక్షణలో ప్రత్యేకబృందంగా ఏర్పడి చాకచక్యంగా వైజంక్షన్ వద్ద మాటువేసి ఇద్దరు నిందుతులను అదుపులోనికి తీసుకున్నారు. దోపిడీకి పాల్పడినవారు పాత నేరస్తులేనని, అందులో చిల్లా సూర్యనారాయణపై గాజువాక, దువ్వాడ పరిధిలో 6కేసులునమోదుకాగా, కృష్ణా జిల్లా జగ్గయ్యపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాలకు పాల్పడినట్లు కేసులు నమోదు అయినట్టు తెలిపారు. వారి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## 20వ రక్తదాన శిభిరం గోడపత్రిక ఆవిష్కరణ




గాజువాక: మహాత్మా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గాంధీజయంతి పురష్కరించుకొని ఆక్టోబర్ 2వతేదీన నిర్వహించనున్న 20వ రక్తదాన శిభిరం, ఉచిత కంటిశిభిరం సంధర్భంగా మంగళవారం గోడ పత్రికావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యూపోర్టు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంంలో సి.ఐ. కె.పైడిపునాయడు పాల్గొని మాట్లాడుతూ గోడపత్రికను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. అన్ని దానాలలో రక్తదానం మిన్న అని, రక్తదానం వలన ఎంతోమందికి ప్రాణదానం చేయవచ్చునని అన్నారు. నిర్వహాకులు ట్రస్టు అధ్యక్షులు జగారపు శ్రీను మాట్లాడుతూ ఇప్పటివరకు 19మెగారక్తదాన శిభిరాలను దిగ్విజయంగా పూర్తి చేసి ఆపదలోఉన్నవారికి రక్తదానం చేయడం జరిగిందని అన్నారు. సుమారు 5426 యునిట్ల రక్తదానాన్ని అందించినట్లు తెలిపారు. అక్టోబర్ 2వతేదీన నిర్వహించనున్న 20వ రక్తదాన శిభిరం జర్నలిస్టులకు అంకితమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొట్టా నరసింహారెడ్డి, శ్రీనుబాబు, విక్కీ, చైతన్య పాల్గొన్నారు.

రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండరు ప్రకటన
కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎస్ఇఆర్/19-20/031**
1. ఎన్ డి(వి) ఎన్-33/ఎన్-34 / వద్ద ప్రధానంగా నీరు ప్రవహించే మరియ లంగరు వేసే ప్రాంతాలలో ఒక సంవత్సర కాలం పాటు మెటీరియల్ & బోట్ దాటించగలిగే నమ్మకమైన, విధేయత కలిగిన మనుషుల నుండీ కాంట్రాక్టు పద్ధతిలో మెకనైజ్డ్ సివిల్ సేవలను డిజిటల్‌గా సీల్ వేసిన టెండర్లను ఇ- ప్రొక్యూర్మెంట్ విధానంలో ఆహ్వానిస్తున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **www.defproc.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 1,13,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **05 అక్టోబరు 19 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.
**డిజిఎమ్ (ఆర్‌పి)**
**davp 10702/11/0149/1920**

రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండరు ప్రకటన
కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఆర్‌టిసి/18-19/356**
1. ఎన్ డి (వి ) వద్ద ఎం జి టి డిపార్ట్మెంట్ కొరకు విద్యుత్ ద్వారా నిర్వహించబడే డబుల్ గిర్డరు గా నడిచే క్రేన్ నెం. 01 నెం.లో 15/3 కమిషనింగ్ మరియు పరిరక్షించే విధంగా సురఫరా,ఏర్పాటు,పరిశీలన నిర్వహణ కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ విధానంగా డిజిటల్ గా సీల్ వేసిన టెండర్లను ఆహ్వానిస్తున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **www.eprocure.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 1,14,400/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **05 అక్టోబరు 19 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.
**డిజిఎమ్ (ఆర్‌పి)**
**davp 10702/11/0150/1920**

## నేడే గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతు మహాజన సభ

చెరుకు ధర పెరుగుతుందని ఆశతో ఎదురుచూస్తున్న రైతులు




చోడవరం : గోవాడ షుగర్ ఫ్యాక్టరీ 49వ రైతు మహాజనసభ నేడు(బుధవారం) జరగనుంది. ప్రతి ఏటా నవంబరు నెలలో రైతు మహాజన సభ నిర్వహించడంతో పాటు చెరకు రైతుల సమస్యలుపై చర్చించి, చెరకు ప్రోత్సాహక ధర ప్రకటించడం ఆనవాయతీగా వస్తుంది. ఫ్యాక్టరీ పాలక వర్గం గడువు ముగియడంతో ప్రస్తుతం ఫ్యాక్టరీ ఛైర్మన్‌గా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తున్నారు. అలాగే రాష్ట్రంలో వై.సి.పి కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో పాటు గత ఏడాది ప్రతిపక్ష హెూదాలో పాల్గొన్న కరణం ధర్మశ్రీ ఈ సారి చోడవరం ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో చెరకు రైతులు ఆశలన్నీ ఎమ్మెల్యేపైనే పెట్టుకున్నారు. ఏడాదికేడాదికి చెరకు సాగు ఖర్చు పెరుగుతున్నా, దిగుబడి లేకపోవడం, ప్రభుత్వం ప్రకటిస్తున్న చెరకు మద్దత్తు ధర ఆశాజనకంగా లేకపోవడంతో కొత్త ప్రభుత్వం ప్రకటించే చెరకు మద్దత్తు ధరకోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. మరొక వైపు చెరకు క్రషింగ్, పంచధార ఉత్పత్తిలో రాష్ట్రంలో మెరుగైనా స్థానంలో ఉన్న గోవాడ షుగర్స్‌లో పంచధార సరైన మద్దత్తు ధరలేక రైతుల బకాయిలు, కార్మికులకు వేతనాలు సకాలంలో ఇవ్వలేని గడ్డు పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫ్యాక్టరీని ఆర్థికంగా ఆదుకుని పరిస్థితిని చక్కదిద్దాలని అటు రైతులు, ఇటు కార్మికులు కోరుకుంటున్నారు. ఈ మేరకు నేడు జరగబోయే మహాజన సభలో ఎమ్మెల్యే ధర్మశ్రీ చెరకు మద్దత్తు ధరకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయనున్నారోనని రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

## యువతలో సేవాభావానికి ఎన్ఎస్ఎస్ కీలక భూమిక

### గీతం ఎన్ఎస్ఎస్ స్వర్ణోత్సవాలలో వైస్ ఛాన్సలర్



సాగర్‌నగర్ : గాంధీ మహత్ముని శతజయంతి ఉత్సవాలలో భాగంగా 50 సంత్సరాల క్రిందట దేశంలో ప్రారంభం అయిన జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) యువతను సమాజ సేవకులుగా చైతన్య పరచడంలో కీలక భూమిక వహిస్తోందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తేది: 24-09-2019న జరిగిన 50 ఏళ్ళ ఆవిర్భావ దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హజరయ్యారు. గీతంలో 19 ఎన్ఎస్ఎస్ యూనిట్ల ద్వారా 2500 మంది వలంటీర్లు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం అభినందనీయమన్నారు. గాంధీ మహత్ముని మార్గంలో ప్రయాణాన్ని కొనసాగించడంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భవించిందన్నారు. మన చుట్టూ ఉండే ప్రజల సమూహమే సమాజమని, ప్రజల ఎదుర్కొనే చిన్న సమస్యలపై స్పందించి సహయపడగలగడం సామాజిక భాద్యత అన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పిల్లలలో పోషకాహర లోపాలను గుర్తించడం, పల్స్‌పోలియో, ప్లాస్టిక్ నిషేదం వంటి అంశాలను ఎంచుకుని ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. సేవాభావం గల యువతను ప్రోత్సహించడానికి కార్పోరేట్ రంగం ఆసక్తి కనబరుస్తోందని ఆయన తెలిపారు. గౌరవ అతిథిగా హజరైన జాతీయ స్థాయి ఎన్ఎస్ఎస్ అవార్డు గ్రహిత లీలాప్రసాద్ సామాజిక సేవా కార్యక్రమాల ఎంపిక, ప్రజలలో వివిధ అంశాలపై అవగాహన పెంచడానికి వలంటీర్లు ఏ విధంగా ప్రణాళికతో ముందుకు సాగాలి అనే అంశాలను వివరించారు.ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సంఖ్యను రానున్న కాలంలో రెండింతలుగా పెంచుతామని సమీప గ్రామాలను, ప్రభుత్వ పాఠశాలలను దత్తత స్వీకరించి పోషకాహర లోపాలను అధిగమించడం, వాటర్ షెడ్ మేనేజ్‌మెంట్, గ్రామీణ అభివృద్ధికి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను, వలంటర్లు ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఉత్తమ వలంటీర్లకు సర్టిఫికేట్స్‌ను వైస్ ఛాన్సలర్ అందజేశారు.

## చట్టాలు పట్ల లోతైన అవగాహన కల్గి ఉండాలి

### గీతంలో సుప్రీం కోర్టు న్యాయవాది ప్రసంగం




సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సుప్రీం కోర్టు న్యాయవాది హరిహరన్ దేవరాజన్ ముఖ్యఅతిథిగా హజరై "ప్రాక్టికల్ అడ్వకసీ" అనే అంశంపై ప్రసంగించారు. సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని విది విధానాలను, రాజ్యాంగ పరంగా రిట్ జ్యూరిసిడిక్షన్ పరిదిలోకి వచ్చే అంశాలను ఆయన వివరించారు. అలాగే వివిధ కేసులను ఆయన ప్రస్తావిస్తు చట్టాలు పట్ల లోతైన అవగాహన కల్గి ఉండాలని, సుప్రీం కోర్టు సహ వివిద న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులను పరిశీలించాలని సూచించారు. విద్యార్థులు సందేహలను నివృత్తి చేశారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ ప్రొఫెసర్ ఎ.అనితారావు అధ్యక్షత వహించారు.

# విజయభాను సంపాదకీయం

## చిన్నస్థాయి ఎన్నికల సమరం

సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విజయ దుందుభి మోగించిన అనంతరం ఇప్పుడు చిన్నస్థాయి ఎన్నికల సమరం జరుగబోతున్నది. మహారాష్ట్ర, హర్యానా శాసనసభలకు ఎన్నికలు అక్టోబర్ 21వ తేదీన జరుగబోతున్నాయి. పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతంతో పాటు పలు రాష్ట్రాల్లోని 64 ఉప ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. ఇందులో బీహార్‌లోని ఒక లోక్‌సభ ఉప ఎన్నిక కూడా ఉన్నది. హర్యానా అసెంబ్లీ గడువు నవంబర్ రెండవ తేదీన, మహారాష్ట్ర గడువు నవంబర్ తొమ్మిదవ తేదీన ముగుస్తున్నాయి. జార్ఖండ్ అసెంబ్లీ గడువు డిసెంబర్‌లో ముగుస్తున్నందున అక్కడ కూడా అసెంబ్లీ ఎన్నికలు వీటితోపాటు జరుపుతారనే అభిప్రాయం ఉండేది. కానీ ఎన్నిక ల కమిషన్ మహారాష్ట్ర, హర్యానా ఎన్నికలకు మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తున్నది. అయినా త్వర లో జార్ఖండ్‌కు కూడా జరుపక తప్పదు. దేశవ్యాప్తంగా మోదీ నాయకత్వంలో బీజేపీ బలమైన పక్షంగా ఉన్నది. మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలలో బీజేపీయే అధికారంలో ఉన్నది. ప్రతిపక్షాలు బలహీనంగా ఉన్నాయి. అయినప్పటికీ ప్రజాతీర్పును అంచనా వేయడం కష్టం. గుజరాత్ అసెంబ్లీలో కష్టపడి గెలిచిన బీజేపీ రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో ఎదురుగాలిని ఎదుర్కొనవలసి వచ్చింది. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో మళ్లా మోదీ వైపు గాలి వీచింది. మోదీ-అమిత్ షా ద్వయం ప్రతి ఎన్నికనూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని గెలిపించుకు వస్తున్నది. అయినా ఆర్థిక పరిస్థితి దిగజారిన నేపథ్యం బీజేపీపై ప్రభావం చూపుతుందా అనే ఆసక్తి కూడా రాజకీయ వర్గాలలో వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ ఎంతవరకు ఈ పరిస్థితిని ఉపయోగించుకోగలదనేది కూడా గమనార్హమే. సోనియాగాంధీ బలహీనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీని 2004లో, 2009లో కేంద్రంలో అధికారానికి తెచ్చారు. మళ్ళా ఇప్పుడు పార్టీ ఉనికి కోసం పోరాడుతున్న దశలో ఆమె ముందున్నది. పార్టీని చక్కదిద్దడంతో పాటు ఎన్నికల వ్యూహాలను రచించి గెలుపుబాటలో నడిపించే బాధ్యత ఆమెపై ఉన్నది. ఈ నెల 12వ తేదీన పార్టీ కేంద్ర నాయకులతో, రాష్ట్రాల నాయకులతో చర్చలు జరిపారు. రాహుల్‌గాంధీ నియమించిన నాయకులను పక్కనపెట్టడానికి కూడా సోనియా వెనుకాడటం లేదు. పార్టీ కార్యకర్తలకు ఆత్మవిశ్వాసం కలిగించడంతో పాటు మిత్రపక్షాలతో సత్సంబంధాలను నెలకొల్పుకోవడంపై దృష్టిసారించారు. బీజేపీ బలపడే కొద్దీ మిత్రపక్షాలను మింగేస్తుందనే అభిప్రాయం ఉన్నది. హర్యానాలో అదే జరిగింది. ఈ పరిణామమే మహారాష్ట్రలో శివసేనతో ఘర్షణ- మైత్రితో కూడిన సంబంధాలను నెలకొల్పింది. బీజేపీ తొలినాటి మిత్ర పక్షాలలో పంజాబ్‌లోని అకాలీదళ్ ఒకటి కాగా మహారాష్ట్రలోని శివసేన రెండవది. శివసేన బాల్‌థాక్రే నాయకత్వంలో బీజేపీ కన్నా బలంగా ఉండేది. 2009 ఎన్నికలలో శివసేన 169 సీట్ల కు, బీజేపీ 119 స్థానాలకు పోటీ చేశాయి. బీజే పీ చాపకింద నీరులా విస్తరిస్తూ పోయింది. 2014లో శివసేన పొత్తు లేకుండా విడిగా పోటీ చేసి 122 స్థానాలు గెలుచుకున్నది. శివసేన 63 స్థానాలు మాత్రమే గెలుచుకున్నది. ఈసారి బీజే పీ తాను162 స్థానాలకు పోటీ చేస్తూ శివసేనకు 126 స్థానాలు మాత్రమే ఇస్తానంటున్నది. గత ఎన్నికలలో విడిగా పోటీ చేసిన కాంగ్రెస్, ఎన్సీపీ ఇప్పుడు పొత్తు పెట్టుకున్నాయి. అందువల్ల శివసేనతో పొత్తు అవసరమని బీజేపీ భావిస్తున్నది. బీజేపీ ఉద్వేగపూరిత అంశాలను ముందుకు తెస్తుందనే అభిప్రాయం ఉన్నది. ప్రధాని మోదీ ఇటీవల మహారాష్ట్రలోని నాసిక్‌లో కశ్మీర్ అంశంపై మాట్లాడారు. హర్యానాలో జాతీయ పౌర పట్టికను తయారు చేయాలనే డిమాండ్ వినిపిస్తున్నది. మహారాష్ట్రలో కూడా బీజేపీ ప్రభుత్వం వలస వచ్చిన వారికి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని అంటున్నది. అయితే గ్రామీణ ప్రాంతంలో ఆర్థికపరిస్థితులు అనుకూలంగా లేవు. వ్యవసాయం సంక్షోభంలో ఉన్నది. యువతలో అసంతృప్తి రగులుతున్నది. ఈ అంశాలను పార్టీ అధిగమించవలసి ఉంటుంది. సోనియాగాంధీ బలహీనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీని 2004లో, 2009లో కేంద్రంలో అధికారానికి తెచ్చారు. మళ్ళా ఇప్పుడు పార్టీ ఉనికి కోసం పోరాడుతున్న దశలో ఆమె ముందున్నది. పార్టీని చక్కదిద్దడంతో పాటు ఎన్నికల వ్యూహాలను రచించి గెలుపుబాటలో నడిపించే బాధ్యత ఆమెపై ఉన్నది. ఈ నెల 12వ తేదీన పార్టీ కేంద్ర నాయకులతో, రాష్ట్రాల నాయకులతో చర్చలు జరిపారు. రాహుల్‌గాంధీ నియమించిన నాయకులను పక్కనపెట్టడానికి కూడా సోనియా వెనుకాడటం లేదు. పార్టీ కార్యకర్తలకు ఆత్మవిశ్వాసం కలిగించడంతో పాటు మిత్రపక్షాలతో సత్సంబంధాలను నెలకొల్పుకోవడంపై దృష్టి సారించారు. మహారాష్ట్రలో గత ఎన్నికలలో కాంగ్రెస్, ఎన్సీపీ విడిగా పోటీచేసి ఘోర పరాజయం పొందాయి. అందువల్ల ఈసారి సోనియా గాంధీ శరద్ పవార్‌తో చర్చించి సీట్ల సర్దుబాటు కుదుర్చుకున్నారు. రెండు పార్టీలు చెరి 125 సీట్లకు పోటీ చేస్తూ మిగిలినవి మిత్రపక్షాలకు వదిలిపెట్టాయి.

## ఉన్నత పాఠశాలలకు ఎన్నికైన నూతన సారధులు

రోలుగుంట : మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూళ్లు, 1 కేజిబివి విద్యాలయం ఉన్నాయి. వీటన్నింటికి పేరెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహించి నూతన సారధులను ఎన్నుకున్నారు. కొన్ని పాఠశాలల్లో ఏకగ్రీవం కాగా మరికొన్ని పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించారు. కొమరవోలు జెడ్పీ హైస్కూల్‌లో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. చైర్మన్‌గా సామిరెడ్డి ఏసుబాబు, వైస్ చైర్మన్‌గా టి.రాజేశ్వరి, బుచ్చెంపేట జెడ్పీ హైస్కూల్ చైర్మన్‌గా ఆర్.నారాయణమూర్తి, వైస్ చైర్మన్‌గా బి.నూకరత్నం, బిబి.పట్నం జెడ్పీ హైస్కూల్ చైర్మన్‌గా ఎ.తాతారావు, వైస్ చైర్మన్ ఎస్.ఈశ్వరరావు, కుసర్లపూడి జెడ్పీ హైస్కూల్ చైర్మన్‌గా ఎల్.మహారాజు, వైస్ చైర్మన్‌గా యు.సుజాత, కేజిబివి విద్యాలయం చైర్మన్‌గా ఈ.నరసింహమూర్తి, వైస్ చైర్మన్‌గా కె.వరలక్ష్మి, కొవ్వూరు జెడ్పీ హైస్కూల్ చైర్మన్‌గా ఎస్.ప్రసాద్, వైస్ చైర్మన్‌గా బి.లక్ష్మిలను ఎన్నుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాల్లో కంటి వెలుగు

మాకవరపాలెం : కంటి వెలుగు పథకాన్ని తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నట్లు మాకవరపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శరణ్యగురు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వచ్చే నెల 10వ తేదీన ఈ పథకం అమలు కానుందన్నారు.

తొలి దశలో పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

# నాణ్యత గల పరిశోధనలతో వర్సిటీలకు గుర్తింపు

### గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ




సాగర్‌నగర్ : నాణ్యత గల పరిశోధనల ద్వారానే విశ్వవిద్యాలయాలకు గుర్తింపు లభిస్తుందని ముఖ్యంగా కొత్తగా ప్రవేశం పొందే పరిశోధక విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి నిలపాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. గీతం సెంటర్ ఫర్ లెర్నింగ్ అండ్ సస్టైన్‌బిలిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే రీసెర్చి మెథడాలజీ వర్క్‌షాప్‌ను మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రతి పరిశోధన వెనుక విలువైన కాలం, శ్రమ, శాస్త్ర అన్వేషణ కలగలిసి ఉంటాయని ఈ కారణంగా పరిశోధనలు పేటెంట్ హక్కులను పొందే స్థాయిలో చేపట్టాలని ఆయన సూచించారు. ఉత్తమ పరిశోధనలకు అంతర్జాతీయ జర్నల్స్‌లో స్థానం లభిస్తుందని తద్వారా పరిశోధకులకు అదే స్థాయిలో గుర్తింపు ఉంటుందన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సహితం పరిశోధనలలో నాణ్యతపై దృష్టి సాదిస్తోందని తెలిపారు. ఉత్తమ పరిశోధకులను గీతం సముచితంగా గౌరవిస్తుందన్నారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ తన ప్రసంగంలో పరిశోధన అంశాలను ఎంపిక చేసుకోవడం వాటికి సంబందించిన గ్రందాల విశ్లేషణ, అనుసరించాల్సిన ప్రణాళికను వివరించారు. కార్యక్రమ డైరక్టర్ ప్రొఫెసర్ ఎస్.ఎస్.ప్రసాద్‌రావు మాట్లాడుతూ గీతంలో ప్రవేశం పొందిన పరిశోధక విద్యార్థులకు ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పించి నాణ్యత గల పిహెచ్‌డిలను సమర్పించే విధంగా శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు, కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జె.బి.సెవిన్త్ లైన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరంతో ఏపీ సస్యశ్యామలం

### -రివర్స్ టెండరింగ్‌తో రాష్ట్రానికి కోట్లలో లాభం - చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



విశాఖపట్నం : పోలవరానికి ఇటీవల సీఎం జగన్ ప్రభుత్వం నిర్వహించిన రివర్స్ టెండరింగ్ లో కోట్ల లాభం రాష్ట్రానికి వచ్చిందని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పేర్కొన్నారు. మంగళవారం వి జె ఎఫ్ ప్రెస్క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతకు మునుపు తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబుకు అనుకూల సంస్థకు పోలవరం ప్రాజెక్టును అప్పజెప్పి అక్రమాలకు పాల్పడిన విషయం తేటతెల్లమైందని ఆయన ఆరోపించారు. పోలవరం టెండర్లను అధిక మొత్తానికి చంద్రబాబు ఆహ్వానించి తద్వారా లాభం పొందాలని ప్రయత్నించారన్నది ప్రజలు గమనించాలన్నారు. ప్రస్తుతం రివర్స్ టెండరింగ్ లో మెగా ఇంజనీరింగ్ కంపెనీ దక్కించుకున్న ప్రాజెక్టు అతి తక్కువ ధరకే పోలవరాన్ని నిర్మించి ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. నాణ్యత విషయంలో సీఎం జగన్ రాజీపడరని, పోలవరం నిర్మాణం తరతరాలకు గుర్తుండే విధంగా అన్ని కోణాల్లో పరిశీలనలు జరుపుతామన్నారు. పోలవరం హెడ్ వర్క్స్, జలవిద్యుత్తుకు సంబంధించి కోట్ల రూపాయలను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ రివర్స్ టెండరింగ్ ద్వారా కోట్ల లాభం మిగిల్చిందన్నారు. ఈ రివర్స్ టెండరింగ్ కు అన్ని సంస్థలను ఆహ్వానించినా మెగా ఇంజనీరింగ్ సంస్థ ఒక్కటే కోట్ చేయడం జరిగిందన్నారు. తద్వారా ఆ కంపెనీకి పోలవరం ప్రాజెక్టు అప్ప చెప్పడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాళేశ్వరం ప్రాజెక్టు ను కట్టిన అనుభవం మెగా సంస్థకు ఉందని ఎమ్మెల్యే తెలిపారు. జగన్ కు వచ్చే పేరుని సహించలేకే ప్రతిపక్షాలు బురద జల్లుతున్నారని ఆయన ఆరోపించారు. విశాఖ ఎంతో చక్కటి ప్రశాంతమైన వాతావరణం అని అలాంటి విశాఖలో భూదందాలు జరుగుతున్నాయంటూ ఒక ప్రాంతంపై మచ్చ పెట్టే యోచనలో ప్రతిపక్షాలు ఉండటం సరైన విధానం కాదన్నారు. ప్రతిపక్షాలకు కొమ్ము కాసే విదంగా కథలు రాసే పత్రికలు ప్రజల పక్షాన ఆలోచించి నిజానిజాలు రాయాలని ఆయన సూచించారు. విశాఖలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, చిత్ర పరిశ్రమ, చిన్నతరహా పరిశ్రమలు, పర్యాటక తదితర రంగాల అభివృద్ధికి సీఎం జగన్ కట్టుబడి ఉన్నారన్నారు. జగన్ ఇంతకుమునుపు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని, ఇప్పటికే లక్షల్లో ఉద్యోగాలు ఇచ్చి యువతకు దిశానిర్దేశాన్ని సీఎం జగన్ చేశారన్నారు. పదవిలో ఉన్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం చేయలేని పనులను ప్రస్తుతం సీఎం జగన్ చేస్తుంటే వారు లేక బురదజల్లే ప్రయత్నాలను ప్రతిపక్షాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు పక్కి దివాకర్, కోలా గురువులు, జగన్నాథం, వెంకటలక్ష్మి, సతీష్ కుమార్ తదితరులు పాల్గొని జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదని సీఎం జగన్ ద్వారానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి సాధిస్తోందని వారు తెలిపారు.

# ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం




అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక శ్రీ సత్యదేవా జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (యన్.యస్.యస్) దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యన్‌యస్.యస్ వాలంటీర్లలో ఉత్సాహం నింపడానికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇంచార్చి ప్రిన్సిపల్ వెంకట్రాజు మాట్లాడుతూ యువత దేశానికి,పురోగతికి మార్గ దర్శకులు అని,ఏ దేశంలో యువత అధికంగా ఉంటారో ఆ దేశం పురోగతిని సాదిస్తుందని తెలిపారు.

అదేవిధంగా లెక్చరర్ భద్రరావు మాట్లాడుతూ ప్రతీ వాలంటరీ సమాజ అవసరాల గురించి తమ వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ గంటసాల.వెంకట్,మాణిక్యాంబ ఆద్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా యన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గంటసాల వెంకట్ మాట్లాడుతూ యన్.యస్.యస్ 50 సంవత్సరముల వేడుకలను దిగ్విజయంగా జరుపుకున్నామని, ముందుముందు మరిన్ని కార్యక్రమాలు ఈ ప్రోగ్రామ్ ద్వారా చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లెక్చరర్ లోవరాజు, సుంకర. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### లైన్స్ క్లబ్ ఆఫ్ అన్నవరం వారి ఆద్వర్యంలో సత్యదేవ జూనియర్ కళాశాలకు సైన్స్ పరికరాల పంపిణీ



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాలలో చదువుతున్న సైన్స్ విద్యార్థులకు ఉపయోగకరమైన సైన్స్ పరికరాలు హ్యూమన్ బాడీ పరికరాలు, సైన్స్ కి సంబంధమైన ఛార్టులను లైన్స్ క్లబ్ ఆఫ్ అన్నవరం వారి ఆద్వర్యంలో వైసీపీ. నాయకురాలు, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పర్వత జానకి దేవి, టి.వి.కె. రామలింగేశ్వరరావు, నరహరశెట్టి. సూర్య ప్రకాష్, శ్రీనివాస్‌లు ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డొంకాడ గిరి, లెక్చరర్ ఘంటసాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గాయని గారి అరుణ అస్తమయం

### కళాకారుల కన్నీటి వీడ్కోలు

విశాఖపట్నం : ప్రముఖ గాయని గార అరుణ (73) మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె ఆరు దశాబ్దాలకు పైగా లలిత సంగీతం, సినీ సంగీత విభావరులలో నిత్యం మమేకమయ్యారు. గత కొద్ది రోజులుగా పక్షవాతం వ్యాధితో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు నగరంలోని ఒక ప్రవేటు హాస్పటల్‌లో చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విరమించి గత 6 రోజులుగా కోమాలోనే వున్నారు. ఆమెకు ఇద్దరు కుమారులు, కుమార్తె వున్నారు. ఆమె గురించి: 8 ఏళ్ళ చిరు ప్రాయం నుంచే పాటలపై ఎనలేని ఆసక్తి ఏర్పరచుకున్నారు. చదువు తర్వాత ఆమె పాటనే తన జీవనమార్గం చేసుకున్నారు. విశాఖ మున్సిపాలిటీలో వుద్యోగం వచ్చినా వదులుకున్నారు. బండారు విన్సెంట్ నిర్దేశకత్వంలో శ్రీకాకుళం నుంచి "పువ్వాం-పువ్వాం" బస్సులో కచేరీలు చేసే ఆర్కెస్ట్రాలో గాయనిగా ఊరూరా తిరగడం మొదలుపెట్టింది. రావి కొండలరావు ఆ బృందానికి సుకుమార్ ఆర్కెస్ట్రా అని తన కలం పేరునే ఖరారు చేశారు. ఆ తరువాత నవయుగ, నవీన, మాధురి, జయవాణి, రాగవిపంచి ఆర్కెస్ట్రాలలోనూ ఆమె పాడారు. అప్పట్లో కాకినాడ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మంచి పేరున్న గంగాధరం, ప్రాణలింగం ఆర్కెస్ట్రాలలో గార అరుణ గానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది. రాయగడలో నిర్వహించే జయరాజ్ ఆర్కెస్ట్రాలో కూడా ఆమెనే సినీ నేపద్య గాయని రావు బాలసరస్వతి, భానుమతి, జిక్కి, పి.సుశీల, ఎస్.జానకి, ఎల్.ఆర్.ఈశ్వరి ఇందులో ఎవరి పాటనైనా మక్కీకి మక్కీ ఆలపించడంలో అరుణ గళంలో అమరిన విద్య. 1980లో ఆమె శ్రేయోభిలాషులు అరుణ రాగ వాహిని ఆర్కెస్ట్రా ప్రారంభించగా దాని పేరు మధుర స్వరాలుగా మార్చారు. ఆకాశవాణి నాటక విభాగంలో బి-గ్రేడ్ గాయనిగా, దూరదర్శన్ కళాకారిణిగా, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ తరుపున 15 ఏళ్ళ పాటు ఆమె గళం వినిపించారు. కె.రాజేంద్రప్రసాద్, రాము, రామ్‌జీలతో కలిసి రోషన్‌లాల్ ఆర్కెస్ట్రాను స్థాపించి 28 ఏళ్ళుగా



ఎల్.ఆర్.ఈశ్వరి పాటలు పాడుతూ జనాన్ని ఓ కుదుపు కుదిపేయడంలో సరికొత్త రికార్డు నెలకొల్పారు. ఆమెకు గాన భారతి, గాన కోకిల, గాన విశారద, గాన ప్రసన్న, గాన సరస్వతి, విశాఖ రత్న, బహుళ గాయని, కళానిధి వంటి బిరుదులు ఆమెకు వరించింది. తెలుగు సినీ వినీలాకాశంలో ధృవతారలుగా వెలుగొందిన గాయనీ గాయకులు మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, వి. రామకృష్ణ, జి.ఆనంద్, మాధవపెద్ది సత్యం, పిఠాపురం నాగేశ్వరరావు వంటి సినీరంగ ప్రముఖులతో వేదికలు పంచుకొని గానం చేసిన అరుదైన చరిత్ర ఆమె సొంతం.

సందర్శనార్ధం రామ్‌నగర్‌లోని తన నివాసానికి సోమవారం సాయంత్రం అనేకమంది కళాకారులు, సినీ ప్రముఖులు గార అరుణ భౌతికకాయాన్ని కడసారి చూసి బోరున విలపించారు.



కుటుంబ సభ్యులు, సంగీత విద్వాంసులు, వివిధ కళా సంస్థల రథ సారధులు, అభిమానుల మధ్య గార అరుణ అంతిమయాత్ర సాగింది. ఆర్టీసి కాంప్లెక్స్ సమీపంలో వున్న క్రైస్తవ స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి.

ఆమె భౌతికకాయాన్ని సందర్శించిన వారిలో జిల్లా డిప్యూటి స్పెషల్ కలెక్టర్ డి.ప్రమీల గాంధీ, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు, ప్రముఖ రచయిత బి.రతన్‌రాజు, రంగస్థల నటి శివజ్యోతి, మెలోడి క్రియేటర్స్ సభ్యులు మెలోడి సత్యనారాయణ, జె.ఎం.ఆర్. నెహ్రూ, ఎం.వి.రాజశేఖర్, ప్రముఖ న్యాయవాది ఎస్.ఎస్.ఎన్.రాజు, ఫ్లూట్ ఆర్టిస్ట్ ఎ.ఎస్.జాన్, డి.నిశ్చల్, విశాఖ కళాకారుల సంఘం అధ్యక్షులు కె.జనార్ధన్, స్నేహాంజలి ఆర్ట్స్ వి.ఎన్.మూర్తి, ప్రముఖ వ్యాఖ్యాత భీశెట్టి వెంకటేశ్వరరావు, ఫెడరేషన్ ఆఫ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సన్‌మూర్తి, సరాగమాలిక కుమారి, కందర్ప రాధ, ఇందిర సాహిని తదితరులు హాజరై కళారంగానికి గార అరుణ చేసిన సేవలను కొనియాడారు.





మంచి గాయనిగా.... మనసున్న మంచి మనిషి గా విషాఖ ఆణిముత్యం గా ...చివరి వరకూ చిరునవ్వులొలికిస్థూ. ... పాటని పెదవుల పై గాక హృదయ లోతుల నుండి జనులకు వినిపించిన అరుణ కిరణం. .. మా అరుణమ్మా...మీరు మా అందరినీ విడచి వెళ్లినా....మీ తీయని పాట మీ తీపి గురుతుగా మా జనులందరి హృదయాలలొ చిరస్థాయిగా మిగిలి పొతారని. ...మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు....మీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జెస్థూ.

...శ్రీ శ్రీ సాయి సరిగమప కుటుంబ సభ్యులు

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

**CHANGE OF NAME**

I, KALLAKURI KANAKA VANI (Old Name) W/O KALLAKURI NEHRU SRINIVASA PHANI KUMAR Residing at D.No. Sec.3, P.No.25, MIG-1 Beside GOTI SONS, MVP COLONY, VISAKHAPATNAM-530017, Changing my new name from KALLAKURI KANAKA VANI (Old Name) to KALLAKURI SRIVANI (New Name) W/O KALLAKURI NEHRU SRINIVASA PHANI KUMAR hence forth I am being called as KALLAKURI SRI VANI (New Name) for all purposes

**CHANGE OF NAME**

I, KOPPRI MADHU BABU (Old Name) S/O KOPPARI PYDIRAJU Residing at D.No. 9-22-98, AMAR NAGAR,CBM COMPOUND VISAKHAPATNAM-530017, Changing my new name from KOPPRI MADHU BABU (Old Name) to KOPPARI MADHU BABU (New Name) S/O KOPPARI PYDIRAJU hence forth I am being called as KOPPARI MADHU BABU (New Name) for all purposes

## భారతి యాక్సాలైఫ్‌తో ఎయిర్‌టెల్ భాగస్వామ్యం

విశాఖపట్నం : భారత్ లో అగ్రగామి టెలీ కమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్ భారతి ఎయిర్టెల్ తో భారతి యాక్సాలైఫ్ భాగస్వామ్యం ఏర్పరుచుకుంది. ఈ భాగస్వామ్యంతో ఇరు సంస్థల సేవలను మరింత విస్తృతం చేయనున్నారు. కాగా ఎయిర్ టెల్ తాజాగా రోజుకు 2 జీబీ డేటాతో కూడా రూ.599 విలువ కలిగిన ప్రీపెయిడ్ బండిలోను ఆవిష్కరించింది . దీని ద్వారా ఏ నెట్ వర్క్ కు అయినా అన్లిమిటెడ్ కాల్స్ చేసుకోవడమే కాకుండా రోజుకు 100 ఎస్ఎంఎస్లు పంపించుకోవచ్చు. దీనితో పాటు ఈ ప్యాక్ కొనుగోలు చేశాక వినియోగదారులకు భారత్ యాక్సాలైఫ్ ఇన్స్యూరెన్స్ నుంచి రూ . 4 లక్షల మేర బీమా కవరేజ్ పొందే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపింది. కేరళ, తమిళనాడు, భారతి ఎయిర్‌టెల్, హబ్ సీఈఓ మనోజ్ మురళి మాట్లాడుతూ ''ఎయిర్‌టెల్ లక్షలాది సాధికారత సాధించింది ప్రపంచ స్థాయి టెలికాం కనెక్టివిటీతో తమిళనాడు మరియు పాండిచేరి అంతటా వినియోగదారుల..

## ఎబిఎన్ విద్యాసంస్థలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

నర్సీపట్నం: ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నర్సీపట్నం ఎబిఎన్ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు అధ్యక్షత వహిస్తూ విద్యార్థులందరూ సేవాభావం కలిగిన సామాజిక అవసరాలలో పాల్గనా లని, వ్యాధుల పట్ల అవగాహనతో పోషక విలువలతో ఆహారాన్ని తీసుకోవాలని సూచిం చారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ సమావేశంలో కళాశాల సీనియర్ తెలుగు ఉపన్యాసకులు వి.సింహా చలం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఉద్దేశించి విద్యార్థులు గాంధీ సూచించిన భావాలను అర్థం చేసుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలని వివరించారు.

## ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి



మాకవరపాలెం : అందరూ ప్లాస్టిక్‌కు దూరంగా ఉండి పర్యావరణాన్ని కాపాడాలని మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ కోరారు. మంగళవారం మండలంలోని బూరుగుపాలెం గ్రామంలో ఆమె పర్యటించారు. ప్లాస్టిక్ వాడకూడదని విస్తృతంగా ప్రచారం చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రణకు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్కసారి వాడి పారవేసే ప్లాస్టిక్ మానేద్దామని అన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని వెంటనే ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డి సత్యనారాయణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రుత్తల సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి ముప్పు

కోటవురట్ల : ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని ఎంపిడిఒ సువర్ణరాజు అన్నారు. మంగళవారం రాజుపేట గ్రామంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడవద్దంటూ నినాదాలు చేశారు.



విశాఖపట్నంలోని ఆయుష్ వైద్యులు అంతా విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ లక్ష్మీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గత పది సంవత్సరాలుగా ఆయుష్ వైద్య శాఖలో ఉద్యోగుల నియామకాలకై, ప్రభుత్వం ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి బాల సురక్ష పథకంలో ఎదురవుతున్న సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని డాక్టర్ లక్ష్మీకాంత్ విజయభాను ప్రతినిధికి తెలిపారు.

## కాశీపట్నం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా కాశీపట్నం పరిధిలో ఆధార్ లింకు కేంద్రం ఏర్పాటు చేయాలి : సిపీఎం నాయకులు మొస్యా



అనంతగిరి : కాశీపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద ప్రత్యేక ఆధార్ లింకు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహిం చారు. ఈ కార్య క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె మొస్య, కొండలరావు, మాట్లాడుతూ ప్రతి మంగళ వారం మాత్రమే ఆధార్ లింకు ఏర్పాటు చెయడం వలన, బ్యాంకు పరిధిలో ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బ్యాంకు అధికారులు స్పందించి ప్రత్యేక ఆధార్ లింకు కౌంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు క్రిష్ణ, గంగరాజు, సన్యాసి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ



ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్.మల్లిబాబు

పెద్దాపురం : స్పందన కార్యక్రమంలో జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంఘం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం రాత్రి ఆర్డీవో ఎస్.మల్లిబాబు స్థానిక సుధా కాలనీలో ఉన్న ఎస్సీ బాలుర డిగ్రీ కళాశాలకు చెందిన వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ తనిఖీలో శిథిలావస్థలో ఉన్న భవనాన్ని,శిథిలమైన మరుగుదొడ్లను చూసి ఆర్డీవో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు పెట్టే ఆహారం సరియైన పద్ధతిలో లేదని గమనించారు.దీనికి సంబంధించిన వార్డెన్‌తో హాస్టల్ మౌళిక వసతులపై చర్చించడం జరిగింది. పూర్తిస్థాయిలో బడ్జెట్ రాని కారణంగా సమస్యలు ఎదుర్కొంటున్నామని వార్డు వి.కొండలరావు ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. భవనానికి రిపేర్లకు సంబంధించిన ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలియజేశారు. విద్యార్థులు మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్న సమస్యలను ఆర్డీవో దృష్టికి విద్యార్థులు తీసుకువచ్చారు.ఈ తనిఖీలో తెలుసుకున్న సమస్యలను జిల్లా కలెక్టర్‌కు పంపడం జరుగుతుందని ఆర్డీవో తెలిపారు. ఈ తనిఖీలో ఆర్డీవో వెంట జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు ఎస్.అప్పలకొండ ఉన్నారు.

### రాష్ట్ర ఇంజనీరింగ్ కాలేజీల

## ప్రధాన కార్యదర్శిగా రత్నాకర్



అనకాపల్లి : రాష్ట్ర ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా అనకాపల్లి డైట్ కళాశాల కరస్పాం డెంట్ దాడి రత్నాకర్ ఎంపికయ్యారు. రాష్ట్ర రాజదానిలో కాలేజీల యాజమాన్యాల సమావేశం జరిగింది. అధ్యక్షునిగా మాజీ ముఖ్యమంత్రి నేదురమల్లి జనార్దనరెడ్డి తనయుడు రామ్‌కుమార్ ఎంపిక కాగా ప్రధాన కార్యదర్శిగా రత్నాకర్‌ను ఎంపికచేసారు. సుమారు 300 కాలేజీల యాజమాన్యాలు ఈసమావేశంలో పాల్గొన్నాయి. జెఎన్‌టియూ ఆంధ్రాయూనివర్సిటీ పరిధిలోని కాలేజీలు పాల్గొని అసోషియేషన్‌ను ఎన్నుకున్నారు. అలాగే 32 మందితో కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. భవిష్యత్‌లో ముఖ్య మంత్రి ఆశీస్సులతో ఇంజనీరింగ్ కాలేజీల పరిధిలో నూతన వరవడికి శ్రీకారం చుడతామని ఈసందర్భంగా రత్నాకర్ తెలిపారు. ఆయన ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల, పలువురు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

## 7వ ఆర్థిక గణనన కార్యక్రమము పోస్టర్ ఆవిష్కరణ





విశాఖపట్నం : భారత ప్రభుత్వ గణాంక మరియు పథక నిర్వహణ మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు మంగళవారం విశాఖపట్నం జిల్లాలో, జిల్లా మంత్రివర్యులు ముత్తం శెట్టి శ్రీనివాస్ (అవంతి), గౌరవ రాష్ట్ర పర్యాటక, యువజన సాంస్కృతిక శాఖామాత్యులు వారు 7వ ఆర్థిక గణనన కార్యక్రమమును ప్రారంభించి వీటి యొక్క పోస్టర్‌ను ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమానికి జి.రామారావు, ముఖ్య ప్రణాళికా ధికారి, శ్రీ పద్మనాభ స్వామి, ఎన్ఎస్ఓ అధికారి, కె.చంద్రశేఖర బాబు, జిల్లా మేనేజర్, యన్ సత్యనారాయణ, సహాయ సంచా లకులు, గణాంక శాఖ మరియు ఇతర అధికారులు హాజరైనారు. ఈ కార్యక్రమము సంధర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ ఆర్థిక గణన ప్రతీ 5 సంవత్సరాలకు ఒక్క సారిగా 1977 వ సంవత్సరము నుండి ప్రారంభించి 2013 సంవత్సరము నాటికి 6 ఆర్థిక గణనలను నిర్వహించి 7 వ ఆర్థిక గణనన 2019 సంవత్సరములో ప్రారంభించబడినది. ఈ ఆర్థిక గణన నిమిత్తము జిల్లాలో ప్రజలందరూ ఈ గణన నిర్వహించు గణకులకు పూర్తి స్థాయి సమాచారం తెలియజేసి దేశ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

ఈ గణన యొక్క ముఖ్య ఉద్దేశ్యం : దేశములోని ప్రతి నివాస మరియు నివాసేతర గృహముల నుండి జరుగు ఆర్థిక కార్యకలాపాలలో పాల్గొనే వ్యక్తులు, సంస్థల నుండి ఆయా ఆర్థిక కార్యకలాపాల స్థితిగతులను తెలుసుకొనుట మరియు జాతీయ స్థాయి బిజినెస్ రిజిష్టర్‌ను - రూపొందించబడును. - ఈ ఆర్థిక గణన కార్యకలాపాలు ఒక స్థిర ప్రాంతంలో జరుగుతున్నా, అస్థిరముగా జరుగుతున్నా లేదా గృహములో జరుగుతున్నా వాటి వివరాలు వ్యక్తుల వారీగా కుల మత లింగ ప్రాతిపదికన నిర్వహించ బడును. ఈ గణన ఆర్థిక వ్యవస్థ లోని మూడు రంగాలలో వ్యవ సాయరంగానికి చెందిన కార్య కలాపాలు ముఖ్య ముగా పంటల ఉత్పత్తి, వినిమయంనకు సంబంధి ంచినవి తప్ప మిగిలిన అన్ని ఆర్థిక కార్యకలాపాలు ఈ గణన పరిధి లోనికి తీసుకోబడును. ఈ గణన యొక్క సమాచార సేకరణ భాధ్యత పూర్తిగా కామన్ సర్వీస్ సెంటర్ వారికి అప్పగించుట జరిగినది. ఈ గణనను సమాచార సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి సత్వరమే సమాచారాన్ని చరవాణి ఆధారిత యాప్ (మొబైల్ యాప్) ద్వారా సేకరించుట జరుగునని తెలియ జేయడమైనది. 6వ ఆర్థిక గణనలో విశాఖపట్నం జిల్లానందు మొత్తం 3,75,941 కుటీర, సుక్ష్మ్య చిన్నతరహా మరియు ఇతుర పరిశ్రమలు నమోదు కాగా అందులో 2,38,698 గ్రామీణ ప్రాంతాల లోను (1,37,243 పట్టణ ప్రాంతాల లో నమోదు కాబడినవి. 6వ ఆర్థిక గణన ప్రకారం విశాఖపట్నం జిల్లా లో 7,48,695 మంది వివిధ ఆర్థిక కార్యకలాపాలు ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఇందులో 2,42,943 మంది స్త్రీ లు మరియు 5,05,752 మంది పురుషులు ఉపాధి పొందుతున్నారు.

## ఇబ్రహీంఖాన్ అవార్డుల పంట



అమలాపురం : మామిడి కుదురు గ్రామంలొని అంబెద్కర్ కమ్యూనిటి హాలులో పొందూరి విక్రమ్ ఆధ్వర్యంలో పద్మశ్రీ బోయి భీమన్న 109 జయంతి సందర్భంగా ఉత్సవ్ 2019ఎంతో ఉత్సావంగా జరిగింది. ఈ సందర్భంగా శతకవి సమ్మే ళనంలో భాగంగా జరిగిన జానపద గానంలో అభ్యుదయ కళానికేతన్ వ్యవస్థాపకుడు పఠాన్ ఇబ్రహిం ఖాన్ పాల్గొని జానపద గానం చేసిన సందర్భంగా శత కవి సమ్మేళన జానపదగాన పురస్కా రాన్ని అందజేసారు. పి.గన్న వరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, బోయి నాగవర్మ, పొలమూరి విక్రమ్, మద్దా కృష్ణమూర్తి చేతులమీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఇటీవల ముమ్మిడివరం ఎయిమ్స్ కాలేజీలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఖాన్‌కు ట్రా ఇండియన్-2019 అవార్డును శ్రీ అభ్యుదయ కళా నికేతన్ సంస్థ ద్వారా 35 సంవత్సరాలుగా చేసిన కళా రగం సేవ సమాజ సేవ సమాజ సేవా రంగంలో చేసిన విశిష్టకిగానూ అవార్డు ఇచ్చారని ఖాన్ తెలిపారు. విశ్వజననీ కళామండలి వ్యవస్థాపకుల మాస్టార్ జీ, రాష్ట్ర అధ్యక్షులు వడ్డినాగేశ్వరరావు, ఏడుకొండలు, సబ్బతి ఫణే శ్వరరావు చేతుల మీదుగా అవార్డును అందు కున్నారు.ఈ సందర్భంగా ఖాన్‌ను కోటేశ్వరరావు, వి.సుబ్బా రావు, కడలి సత్యనారాయణ, గుండు మోగుల భాస్కరరావు, కె.నాగరాజు, వియ్యూరి నాగ సుబ్రహ్మణ్య, కారుపర్తి వీరభద్రం, కె.లీల, బందా కామేశ్వర రావు, షేక్ ఖాదర్ వల్లి, ముల పర్తి సత్య నారాయణ తదితరులు అభినందించారు.

## రామ్‌కో సిమెంట్స్ ఆర్థిక సహాయం



విశాఖపట్నం : రామ్‌కో సిమెంట్స్ సెంసి 108 వాహన కొనుగోలు నిమిత్తం రూ.25 లక్షల చెక్కుని జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్, ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ రామనాదన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కళాధర్‌రావు, శ్రీనివాసురావు పాల్గొన్నారు. సంస్థ ప్రారంభమైన 1960 నాటినుండి నాణ్యమైన 'రామ్‌కో సూపర్ క్రీట్' వంటి సిమెంట్ తయారుచేయడమే కాకుండా ఆనాటి నుండి దేశ ఆర్థిక, సామాజిక పురోగతికి తన వంతు కృషి చేస్తుందని...

ప్రకృతి విపత్తులు సంభవించేటప్పుడు ఆ రాష్ట్రాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తన వంతు సహాయం అందిస్తుందని ఆ సంస్థ లైజనింగ్ మేనేజర్ జోగ.రామారావు పేర్కొన్నారు.

## డిసిఐఎల్ ప్రధాన కార్యాలయంలో మొక్కలు నాటిన ఎండి



విశాఖపట్నం: డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మంగళవారం తన ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో పక్షం రోజుల స్వచ్ఛతా పఖ్వాడలో భాగంగా మొక్కలు నాటే కార్య క్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా మొక్కలను పచ్చ దనం మరియు సహజ వాతావరణాన్ని పెంచడానికి ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ త్రిపాఠి మరియు అన్ని హెచ్‌ఓడిలు నాటారు. ఈ సందర్భంగా ఆయన పరిశుభ్రత మరియు పరిమితి గురించి అవగాహన పెంచడానికి వివిధ కళాశాలలు మరియు పాఠశాలలు, విసాకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సెయింట్ పీటర్స్ హై స్కూల్, సేక్రేడ్ హార్ట్ హై స్కూల్ మరియు సిబిఎం హై స్కూల్ వంటి వాటిలో డిసిఐ గత వారం రోజులుగా నిర్వహించిన కార్యకలాపాలపై త్రిపాఠి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థి సమాజంలో ప్లాస్టిక్ వాడకం. ప్రధానంగా మన దేశ భవిష్యత్తు ఉన్న విద్యార్థి సంఘాన్ని లక్ష్యంగా చేసుకుని ర్యాలీలు, మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు.

## ఇమేజిన్ టు ఇనోవేట్‌కు విశాఖ ఆతిథ్యం

**- రఘు విద్యా సంస్థల నిర్వహణలో**

**ఇ -బైక్, గో కార్ట్ చాంపియన్ షిప్ విజేతలకు రూ 6లక్షల నగదు పురస్కారాలు**

**- రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి రఘు**



రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి రఘు

విశాఖపట్నం : రఘు విద్యా సంస్థల నిర్వహణలో 25 నుంచి ఈ నెల 29వ తేదీ వరకు ఇమేజిన్ టు ఇన్నోవేట్ కార్యక్రమాన్ని నగరంలో నిర్వహిస్తున్నట్లు రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి రఘు తెలిపారు.దేశంలో నిర్వహించే అతిపెద్ద కార్యక్రమాలలో ఒకటిగా నిలుస్తున్న ఈ కార్యక్రమానికి రఘు విద్యా సంస్థలు సహకారంతో నిర్వహించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో భాగంగా జాతీయ స్థాయి ఇ-బైక్, గో కార్ట్ చాంపియన్ షిప్‌లను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు.

దేశం నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో యువత ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వస్తున్నారన్నారు. విద్యార్థులు రూపొందించి, తీర్చిదిద్దిన ఇ వాహనాలను ఇక్కడ ప్రదర్శించడం జరుగుతోందన్నారు. ప్రముఖ అంతర్జాతీయ సంస్థల నిపుణులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఐదు రోజుల కార్యక్రమంలో 50 బృందాలు పాల్గొంటాయన్నారు. ఒక్కో బృందంలో 20 మంది విద్యార్థులు ఉంటారన్నారు. విద్యార్థుల తీర్చిదిద్దిన వాహ నాలకు సాంకేతిక ప్రమాణాలు, టెరైన్ టెస్ట్, బ్రేక్ టెస్ట్, యాక్సలరేషన్ టెస్ట్ వంటివి పరీక్షించడం జరుగుతుందన్నారు. విశాఖ నగరం తొలి సారిగా జాతీయ స్థాయి మోటారు స్పోర్ట్సు ఈవెంట్‌కు వేదికగా నిలుస్తోం దన్నారు. అంతర్జాతీయ ఫార్ములా రేసర్లు కార్యక్రమంలో పాల్గొనడం జరుగు తోందన్నారు. బుధవారం మధ్యాహ్నం 3 గంట లకు రఘు విద్యా సంస్థల్లో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇమేజిన్ టు ఇన్నోవేట్ సిఈఓ సుభాష్ పిల్లై, పోలీస్ కమీషనర్ రాజీవ్ కుమార్ మీనా, జిఎస్‌టి అడిషనల్ కమీషనర్ ఎస్.నర సింహా రెడ్డి, టి హబ్ ఉపాధ్యక్షులు(కార్పొరేట్ ఇన్నోవేషన్) డాక్టర్ టి.శాంత తదితరులు హాజరు కానున్నారు.

విజేతలకు రూ 6లక్షల నగదు బహుమతులు, 100కు పైగా ట్రోఫీలు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

# యువతకు జగన్ సర్కారు ద్రోహం

[redacted]

- గ్రామ సచివాలయ ప్రశ్నపత్రాల లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలి

-తూర్పుగోదావరి జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ

[redacted]



అమలాపురం : లీకేజీలతో గ్రామ సచివాలయ ఉద్యోగాల ఎంపిక పరీక్షలు నిర్వహించి జగన్ సర్కారు యువతకు ద్రోహం చేసిందని తూర్పుగోదావరి జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకట రమణ ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే ఆ పరీక్షా ఫలితాలను రద్దు చేసి తిరిగి పరీక్షలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం రాజోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీపీఎస్సీలో ఉద్యోగుల కుటుంబ సభ్యులకే పరీక్షల్లో టాప్ ర్యాంకులు వచ్చాయని, కష్టపడి చదివి రాసిన వారి మార్కుల్లో కోతలు విధించారని ఆరోపించారు. ఈ ఫలితాలతో నిరుద్యోగ యువత తీవ్ర ఆవేదనకు గురయ్యిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితాల సమాచారం కోసం అనేక సార్లు హెల్ప్ లైన్‌కు కాల్ చేసినా స్పందన లేకపోవడంతో అభ్యర్థుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. ఏపీపీఎస్సీ చరిత్రలో గతంలో ఎప్పుడూ రానంత చెడ్డ పేరు ఈ పరీక్షల్లో జరిగిన అవకతవకల వల్ల వచ్చిందని దుయ్యబట్టారు. దాదాపు 19 లక్షల అభ్యర్థుల ఆశలపై నీళ్ళుచల్లారని వెంకట రమణ వ్యాఖ్యానించారు. ప్రశ్నపత్రాల లీకేజీకి కారకులైన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మళ్లీ పారదర్శకంగా పరీక్షలను నిర్వహించి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. ప్రశ్న పత్రాలు ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ముందే ఎలా చేరాయని ఆయన ప్రశ్నించారు. కష్టపడి చదివి నిజాయతీగా పరీక్షలు రాసిన వారు పూర్తిగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని అవకతవకల మధ్య 14 విభాగాల్లో కేవలం 56 రోజుల్లో పరీక్షలు నిర్వహించామని, 11 రోజుల్లోనే ఫలితాలు వెల్లడించామని ప్రభుత్వం చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎం మేనేజిమెంటుపై అనేక ఆరోపణలు వెల్లు వెత్తాయని, అప్పుడు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిగా వ్యవహరించిన గోపాలకృష్ణ ద్వివేది ఆధ్వర్యంలోనే ఇప్పుడు గ్రామ సచివాలయ ఉద్యోగాల ఎంపిక పరీక్ష జరగడం, ఇందులోనూ అక్రమాలు చోటు చేసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోందని వెంకటరమణ అన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగాలలో అధిక శాతం తమ పార్టీ వారికే దక్కాయని వైసీపీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి చేసిన ప్రకటన ఈ అనుమానాలను బలపరుస్తోందని అన్నారు. తక్షణమే పరీక్షలు రద్దు చేసి తిరిగి నిర్వహించాలని, లేకుంటే తెలుగు యువత ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వెంకట రమణ హెచ్చరించారు.

## ఏయూ అంతర కళాశాల చెస్ విజేతలు సమత మరియు బుల్లయ్య



విశాఖపట్నం : ఏయూ అంతర కళాశాలల చెస్ పోటీలలో సమత కళాశాల మరియు బుల్లయ్య కళాశాల విజయభేరీ మోగించింది ఈ పోటీలలో బాలుర బాలికల విభాగంలో 20 జట్లు పోటీ పడ్డాయి బాలుర విభాగంలో ప్రథమ బహుమతి సమత కాలేజ్ ద్వితీయ బహుమతి బుల్లయ్య కాలేజ్ తృతీయ బహుమతి గాయత్రి విద్యా పరిషత్ విజయం సాధించాయి బాలికల విభాగంలో ప్రథమ బహుమతి బుల్లయ్య కాలేజ్ ద్వితీయ బహుమతి అనిట్స్ కాలేజ్ తృతీయ బహుమతి సమత కాలేజ్ విజయం సాధించాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏయూ రిజిస్ట్రర్ ప్రొఫెసర్ బి.కృష్ణమోహన్ విజేతలకు బహుమతులను అందజేసి క్రీడాకారులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ రవీంద్ర ప్రథమ తృతీయ బహుమతులను పొందిన తమ కళాశాల జట్లను అభినందించి విద్యార్థులకు క్రీడా స్ఫూర్తి ఉండాలని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఏయు ఫిజికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ విజయమోహన్ గారు సమతా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ రవీంద్ర, డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.వెంకటేశ్వరరావు మరియు డాక్టర్ బి.రాజేష్‌కుమార్ వివిధ కళాశాల పిడిలు, కళాశాల అధ్యాపకులు నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలి

**నర్సీపట్నం ఎమ్మెల్యే**

***ఉమా శంకర్ గణేష్***



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం : ప్రభుత్వ కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానం చేసినట్లు అవుతుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో విద్యార్థులు అందరూ భాగస్వాములు కావాలన్నారు అనంతరం ఎమ్మెల్యేను కళాశాల అధ్యా పకులు ఘనంగా సన్మానించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకట్రావు వైస్ ప్రిన్సిపాల్ పి. లలిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.చిట్టిబాబు, జ్యోతి, కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ పర్యాటక దినోత్సవానికి ఏర్పాట్లు

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజక వర్గంలో ఈనెల 27న జాతీయ పర్యాటక దినో త్సవం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ నున్నట్లు ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మీనా ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక చిల్డ్రన్ ఆడిటోరియంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్యాటక, ఆరోగ్య శాఖల మంత్రి మల్లాడి కృష్ణారావు హాజరుకానున్నారు. అదేవిధంగా పరిపాలనాధికారి శివరాజ్ మీన అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మున్సి పల్ కమిషనర్ గౌరీ సరోజ, ఎస్పీ రచన సింగ్ పాల్గొన్నారు. సాయంత్రం 4:30 నిమిషాల నుండి ఈ కార్యక్రమం జరగనుంది.

## 31వ వార్డులలో ప్రజాదర్బార్



విశాఖపట్నం : దక్షిణ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. జివియంసి 15, 31, 44 వార్డుల ప్రజలకు మంగళవారం దొండపర్తి పరదేశమ్మ ఆలయం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డుల ప్రజల నుంచి ఆయన పలు వినతులు స్వీకరించారు. 15వవార్డు అల్లూరి సత్య నారాయణరెడ్డి, 31వవార్డు నాగేంద్ర, 44వవార్డు ఇరోతి చిన్న కుమార్, లక్ష్మి శివప్రసాద్, 27వవార్డు బాపు ఆనంద్, రామానంద్, 30వ వార్డు అధ్యక్షుడు అక్కిరెడ్డి జగదీష్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వాలి

దేవరాపల్లి : గతంలో ఏడువిడతలగ ,పట్టాలు ఇచ్చిన వారిందరికి,ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేసి రైతు భరోసాను అమలు చేయా లని,పేదలు గిరిజనులు సాగులో ఉన్నభూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం అద్వర్యం రైతులు ముట్టడి చేపట్టారు.

## పౌష్టికాహారం పై అవగాహన సదస్సు



యానాం : సాంఘిక సంక్షేమ శాఖ, మాతా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో పౌష్టికాహారం పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక రథం పుంతలో గల ఎస్పీ బాలికల వసతి హస్టల్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి యానాం సిడబ్ల్యూసీ చెక్కపల్లి జాన్సి లక్ష్మీభాయి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలికలు, మహిళలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని తీసుకునే ఆహారంలో ప్రోటీన్స్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో రసాయనాలతో కూడినటువంటి ఆహార ధాన్యాలు ఉండటం వల్ల అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు సేంద్రియ ఎరువుల ద్వారా తయారు చేసిన పంటలను తీసుకోవడం వల్ల ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చు అన్నారు. బాలికలు రక్ష ణకు సంబంధించిన విషయాలు తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో బాలి కల హస్టల్ వార్డెన్ సిబ్బంది ఆర్గనైజర్ చింతా రామజోగి తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన ఏఎన్ఎంల పోరాటం

విశాఖపట్నం : ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సచివాలయ ఏఎన్ఎం గ్రేడ్-3 పోస్టు అభ్యర్థులలో సర్వీసు ఏఎన్ఎంలకు వెయిటేజీని 10% కలుపుతామని నోటిఫికేషన్‌లో ప్రకటించింది. దీనికి అనుగుణంగా పరీక్షలు వ్రాసి క్వాలిఫై అయిన జిల్లాలోని సుమారు 180కిపైగా సర్వీస్ ఏఎన్ఎంలకు వెయిటేజీ మార్కులను కలపలేదు. దీనిపై సిఐటియు ఆధ్వర్యంలో గత 3 రోజులుగా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం, కలెక్టరేట్ వద్ద ఆందోళన చేయడంతో పాటు తమ సమస్యను అమరావతి మెడికల్ & హెల్త్ డైరెక్టరేట్, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జరిగిన పొరపాటును గమనించి పరీక్షలు వ్రాసి వెయిటేజీ కలపని సర్వీసు ఏఎన్ఎంలకు 10% వెయిటేజీని కలిపేందుకు ఉపక్రమించింది. ఈ మేరకు నేడు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ సమాచారం యూనియన్‌కు తెలిపిన అధికార్లు జిల్లాలోని సర్వీసు ఏఎన్ఎంలందరికీ సమాచారాన్ని ఇవ్వడంతో జిల్లా వ్యాప్తంగా, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సర్వీసు ఏఎన్ఎంలందరూ వచ్చి సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను చేయించుకోవడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నేడు సర్టిఫికేట్లను పరిశీలన చేసి అర్హులైన సర్వీసు ఏఎన్ఎంల లిస్టులను సిద్ధం చేసింది. ఈ మేరకు వారి సర్వీసును బట్టి 10% వెయిటేజీని కలిపి లిస్టును ప్రకటించనున్నట్లు అధికారులు తెలియజేశారు. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పరీక్షలు వ్రాసి, సర్వీసు ఉన్నా వెయిటేజీ కలపకపోవడంతో ఆందోళన చెందిన సర్వీసు ఏఎన్ఎంలు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేయడం, అధికారులతో సంప్రదింపులు జరపడంతో తమ పోరాటం ఫలించిందని ఆనందాన్ని వ్యక్త పర్చారు. వెయిటేజీ కలపని ఏఎన్ఎంల తరఫున సిఐటియు జిల్లా కార్యదర్శి వి.వి.శ్రీనివాసరావు, యునైటెడ్ మెడికల్ & హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నాయకులు చుక్కా సత్యన్నారాయణ, జగన్‌మోహన్, 2వ ఏఎన్ఎంల యూనియన్ జిల్లా అధ్యక్షులు టి.శ్రీలక్ష్మి తదితరులు నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విజయం సాధించారు. ఈ పోరా టానికి సహకరించిన పత్రిక, మీడియా వారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

## మందుబాబులకు జైలుశిక్ష, జరిమాన

పరవాడ : పరవాడ మండలములో మద్యం సేవించి వాహనము నడుపుతూ పట్టుబడిన 28మందిని అనకాపల్లి కోర్టులో హాజరుపరచగా 22మందికి సాధారణ జైలుశిక్ష, 6గురుకి వెయ్యేసి రూపాయాలు జరిమాన విధించిందనీ స్టీల్ ప్లాంట్ ట్రాఫిక్ సిఐ డి.బంగారుపాప, పరవాడ ట్రాఫిక్ ఎస్ ఐ కె. రామకృష్ణ తెలిపారు.

## వచ్చే నెల18న జాతీయ దేశభక్తి బృందగాన పోటీలు

విశాఖపట్నం : భారత్ వికాస్ పరిషత్ విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేందుకు గాను అక్టోబర్ 18వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ద్వారకా నగర్‌లో గల పబ్లిక్ లైబ్రరీ సమావేశ ప్రాంగణంలో విశాఖ జిల్లా స్థాయిలో జాతీయ దేశభక్తి బృందగాన పోటీలను నిర్వహించ నున్నాము. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన వచ్చును. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు మాత్రమే సంబంధిత విద్యార్థినీ విద్యార్థులు ప్రవేశానికి అర్హులు. జాతీయ దేశభక్తి బృందగాన పోటీల్లో పాల్గొనదలచినవారు అక్కయ్యపాలెంలో గల వాగ్దేవి స్కూల్‌లో దరఖాస్తును పొంది దానిని నింపి మరలా అక్టోబర్ 13వ తేదీలోపు అక్కయ్యపాలెం వాగ్దేవి స్కూల్‌లో అందజేసి బృందగాన పోటీల దేశభక్తి గీతాల పాటల పుస్తకాన్ని పొందవలెను. ప్రవేశం ఉచితం. దరఖాస్తుకు ఎటువంటి రుసుమును చెల్లించనవసరం లేదు. బృందగాన పోటీలలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ప్రశంసాపత్రమును మరియు పాల్గొన్న పాఠశాలకు జ్ఞాపికను అందజేయ బడుతుంది. అక్టోబర్ 18వ తేదీన విశాఖ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న వారు భారత వికాస్ పరిషత్ నగర శాఖ సారథ్యంలో నవంబరు 3వ తేదీన విశాఖపట్నం సిరిపురం జంక్షన్ వద్ద గల వుడా చిల్డ్రన్స్ ఎరీనా సినిమా థియేటర్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి జాతీయ దేశభక్తి బృందగాన పోటీల్లో పాల్గొంటారు. పాల్గొనదలచినవారు మరిన్ని వివరముల కొరకు 98495 82405, 92466 22563 సెల్ నెంబర్లనందు సంప్రదించ వలెను. నగరానికి చెందిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు (తాతాజీ) రాష్ట్ర స్థాయి జాతీయ దేశభక్తి బృందగాన పోటీలకు కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు.

## రైతు భరోసా అందించేందుకు అర్హులను ఎంపిక చేయాలి



మాట్లాడుతున్న వైసీపీమండలాధ్యక్షులు రమేష్

కోటవురట్ల : రైతు భరోసా పథకంలో అర్హులను వాలంటీర్లు ఎంపిక చేయాలని కోటవురట్ల మండల వైసిపి మండలాధ్యక్షులు పైల రమేష్ కోరారు. మంగళవారం వెంకటాపురం గ్రామంలో వ్యవసాయాధికారి సోమశేఖర్ ఆధ్వర్యంలో రైతు భరోసా పథకం అమలు విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా రైతు భరోసా అర్హులకు అందించడంలో ప్రధానంగా గ్రామ వాలంటీర్లు బాధ్యతగా తీసుకొని అందరికి అందజేయాలన్నారు. రెవెన్యూపరమైన ఇబ్బందులను సైతం అధిగమించి రైతులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ సోమశేఖర్, గామ వాలంటీర్లు, ఎంపిఇఒలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతను మోసం చేసిన సీఎం జగన్



అనకాపల్లి : గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగాల భర్తీ పేరుతో లక్షా 80 వేల మంది నిరుద్యోగ, యువతీ, యువకులను ముఖ్యమంత్రి మోసం చేసారని ఎమ్మెల్సీ బుద్ద నాగజగధీశ్వరరెడ్డి ద్వజమెత్తారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సంస్థ, రాజ్యాంగ బద్ధంగా నియమించ బడిన సంస్థ అని, ఆ సంస్థపై ఇప్పటి వరకు నిరుద్యోగులకు, ప్రజలకు ఎంతో నమ్మకం ఉండేదని అటువంటి సంస్థ గౌరవాన్ని ప్రజల నమ్మకాన్ని ఈ ప్రభుత్వం వమ్ము చేసిందని దుయ్యపట్టారు. ఈ సంస్థలో పనిచేసే హౌస్ సోర్సింగ్ ఉద్యోగుల ప్రశ్నా పత్రాన్ని లీక్ చేసారని ఆరోపించారు. సుమారు 300 మందికి పైగా అత్యధిక మార్కులు సాధించడానికి కారణ మైందన్నారు. ఇది నిరుద్యోగ యువతీ, యువకులను మోసం చేయడం కాదా అంటూ నిలదీసారు. ఎంతో ఆశతో పరీక్షల్లో పాల్గొన్న వారి జీవితాలతో ఆడుకోవడం కాదా అంటూ ప్రశ్నంచారు. మొన్న విశాఖపట్నంలో జరిగిన వైఎస్సార్ పార్టీ కార్యకర్తల సమావేశంలో విజయసాయిరెడ్డి నా దగ్గర పూర్తి సమాచారం ఉంది గ్రామ వాలం టీర్లు ఎంపికల్లో 90% వైఎస్సార్ పార్టీ కార్యకర్తలకే ఎంపిక చేసామని చెప్పడం పేపర్ లీకేజీకి నిదర్శన మన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి నిదర్శమని అన్నారు. ఈ ఉద్యోగాలు వ్రాత పరీక్షపై విచారణ చేపట్టి నిజమైన ఉద్యోగులకు రాజ కీయాలకు అతీతంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ కమీషన్ సంస్థ చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో దేశం నాయకులు కె.కె.వి.ఎ.నారా యణరావు, కొణతాల వెంకటరావు, బొలిశెట్టి శ్రీనువాసరావు, దంతులూరి రాజబాబు, బోడి వెంకట్రావు ,కొణతాల రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియమకాల లీకేజీపై నిజా నిజాలు తేల్చాలి



అనకాపల్లి : గ్రామ సచివాలయ ఉద్యోగ నియమకాల లికేజీపై నిజా నిజాలు బయట పెట్టాలని తెలుగుదేశంపార్టీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర డిమాండ్ చేసారు. స్దానిక విలేకర్లకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. గ్రామ సచివాలయ ఉద్యోగ నియమకాల పేరుతో నిర్వహించిన అభ్యర్దుల అర్హత పరీక్ష ఫలితాల వెల్లడిలో జరిగిన అక్రమాలను నిగ్గుతేల్చాలని అన్నారు. సిట్టింగ్ జడ్జ్‌తో న్యాయవిచారణ జరిపించాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు బహిరంగంగా మీడియా ద్వారా సచివాలయ ఉద్యోగాలన్నీ 90 శాతం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకే ఇచ్చామని ప్రకటించడం జరిగిందన్నారు. కాబట్టి న్యాయ విచారణ పూర్తి అయ్యేవరకు కొత్త నియమకాలన్నీ నిలిపివేయాలని డిమాండ్ చేసారు. ప్రతిభావంతులైన అర్హులు నష్టపోకుండా చూడాలని, అన్నారు. ఇంటిలిజెన్స్ అధికారులు ఏపి పిఎస్‌సి కార్యాలయంలో నిర్వహించిన సోదల్లో వెలుగుచూసిన విషయాలను పారదర్సకంగా బయటకు వెల్లడించాలని, అక్ర మార్కులు ఎవరో గుర్తించి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. అక్టోబర్ 2న గ్రామ సచివాలయ ఉద్యోగ నియమకాలు పూర్తి చేయాలనే తొందరలో అనేక తప్పులు జరిగాయని నోటిఫికేషన్ ఇచ్చిన రెండు రోజుల్లోనే ధరకాస్తు చేసుకోమనడం ప్రభుత్వ తొందర పాటు చర్యలకు నిదర్సనం కాదా అని నిలదీసారు. గ్రామీణ యువత పడే కష్టాలేవి ప్రభుత్వానికి పట్టవ అని నిలదీసారు. నిజమైన ప్రతిభగల అభ్యర్దులకు అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# రాష్ట్ర స్థాయి సీనియర్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన కృష్ణారావు



నర్సీపట్నం: రాష్ట్ర స్థాయి సీనియర్ బాక్సింగ్ పోటీల్లో నర్సీపట్నం నింజాస్ అకాడమీకి చెందిన బాలేపల్లి కృష్ణారావు(కిట్టు) కాంస్య పతకం సాధించాడు. విశాఖ పోర్టు స్టేడియంలో ఈ నెల 21 నుండి 22 వరకూ జరిగిన టోర్నమెంట్‌లో 80 కేజీల కేటగిరి విభాగంలో తృతీయ స్థానం సాధించి ఈ పతకాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా నింజాస్ అకాడమీ చైర్మన్, డైరెక్టర్స్, శిక్షకులు కిట్టును అభినందనలు తెలిపారు.

# రైతు భరోసాపై వాలంటీర్లు బాధ్యతగా పని చేయాలి



గొలుగొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అందజేస్తున్న రైతు భరోసా పై వాలంటీర్లు బాధ్యతగా పని చేయాలని వైసిపి మండల నాయకులు సుర్ల గిరిబాబు అన్నారు. చీడిగుమ్మల గ్రామంలో మంగళవారం వ్యవసాయశాఖ, రెవెన్యూ, గ్రామ వాలంటీర్లు, రైతులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా పథకం అమల చేయడం జరుగుతుందని, దీనిని బాధ్యతతో పని చేయాలని తెలిపారు. ఏఒ మధుసూధనరావు మాట్లాడుతూ 35 రెవెన్యూ గ్రామాల పరిధిలో ఏఏ ప్రాంతాల్లో రైతులు ఎక్కడెక్కడ భూములు ఉన్నాయో గుర్తించి వాటి జాబితాను సిద్దం చేయాలని తెలిపారు. (ఈ కార్యక్రమంలో నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, విఆర్ఒ నాయుడు, ఎఇఒ సురేష్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు

నాతవరం: పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలని నాతవరం వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు అన్నారు. మంగళవారం మండలంలోని చెర్లోపాలెం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 150 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జమీలు మాట్లాడుతూ మొక్కలు పెంచడం వల్ల అవి పర్యావరణాన్ని కాపాడుతాయన్నారు. కావున ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకొని ఒక మొక్కను నాటడంతో పాటు దాన్ని సంరక్షించుకోవాలన్నారు. ఏపిఒ శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలకు గాను ఉపాధి నిధులతో ఈ మొక్కల సంరక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందుకు గాను లక్షా పదివేల రూపాయలు కలెక్టర్ నిధులు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు శెట్టి నూకరాజు, నాయకులు పైల పోతురాజు, స్థానిక వైసిపి నాయకులు, వెలుగు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నల్లగొండమ్మతల్లి పండుగ

నాతవరం: నాతవరం మండలం ఎర్రవరం గ్రామంలో నల్లగొండమ్మతల్లి పండుగను మంగళవారం గ్రామస్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో బిజెపి నాయకులు లాలం వెంకటరమణ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ పండుగను పురస్కరించుకొని గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భారీగా మందుగుండు సామగ్రిని కాల్చారు.

# పోస్టాఫీసులో ఆధార్ కేంద్రం ఏర్పాటు

మాకవరపాలెం: పోస్టాఫిసులో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాకవరపాలెం బ్రాంచ్ పోస్టు మాస్టర్ పిఎస్.నాయుడు కోరారు. మండల కేంద్రంలోని పోస్టాఫిసులో కేంద్రం ప్రభుత్వ ఆదేశాలతో కొత్తగా ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ కొత్తగా కార్డులు నమోదు చేయడంతో పాటు ఇప్పటికే ఉన్న ఆధార్ కార్డుల్లో తప్పులనపు సరి చేసుకోవచ్చునన్నారు. అలాగే ఫోన్ నెంబర్‌కు ఆధార్ లింక్ చేసుకోవడం వంటి సేవలను పొందవచ్చునని తెలిపారు.

# మద్యాన్ని నియంత్రించాలని

గొలుగొండ: గొలుగొండ మండలం ఎల్లవరం, కసిమి పంచాయతీల్లో ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం ఆటో ప్రజార జాత నిర్వహించడం జరిగింది. రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం స్త్రీలపై జరిగే అత్యాచారాన్ని హత్యల్ని నిర్మూలించాలని మద్యాన్ని నియంత్రించాలని సమానత దిశగా పయనించాలని దిశగా 10 గ్రామాల్లో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి, జిల్లా అధ్యక్షులు డి.వరలక్ష్మి, ఉపాధ్యక్షులు ఎల్.గౌరి, కెవి.సూర్యప్రభ మాట్లాడుతూ మద్యం వలనే అత్యాచారాలు, హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటిని నిరోధించాలని చెప్పారు. గ్రామాల్లో బెల్టు షాపులు లేకుండా చూడాలన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ వైయస్సార్ రైతు భరోసా

కోటవురట్ల: వైయస్సార్ రైతు భరోసా పథకానికి అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని వ్యవసాయాధికారి సోమశేఖర్ అన్నారు. అర్హులందరికీ రైతు భరోసా అందిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఎంపిక కోసం 18వ తేదీ నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 20 గ్రామ పంచాయతీలలో సభలు పూర్తయ్యాయని, మిగిలిన గ్రామాల్లో 25వ తేదీతో ముగుస్తాయన్నారు.

# నూతన మోటర్ వెహికిల్ చట్టం రద్దు చేయాలి



భీమునిపట్నం: చిట్టివలస జ్యూట్ మిల్ కల్యాణ మండపం లో విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం సి.ఐ,టి. యు. జిల్లా మహాసభలు మంగళవారం ప్రారంభమ య్యాయి.ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. కోటేశ్వరావు మాట్లాడుతూ కేంద్రం లోని బి.జే. పి.ప్రభుత్వం నూతన మోటర్ వెహికిల్ చట్టం అమలుచేయడం తో ఆటో కార్మికులు పైన ,ట్రాన్స్ పోర్ట్ కార్మికుల పైన తీవ్రమైన ఆర్థిక భారం మోపిందని అన్నారు.ఈ చట్టం అమలు చెయడం తో ఆటో కార్మికుల నుంచి తీవ్ర వ్యతి రేకత వస్తోందని గ్రహించిన బి జే పి పాలిత రాష్ట్రాలు గుజరాత్ కర్ణాటక చట్టం అమలుకు నిరాకించా యన్నారు. అంతే కాకుండా మరికొన్ని రాష్ట్రాలు తెలంగాణ, తమిళనాడు, కేరళ ,పశ్చిమ బెంగాల్, వ్యతిరేకించా యన్నారు.మన రాష్ట్రంలో లోని వైసిపి ప్రభుత్వం మౌనంగా ఉందం టే ఈ చట్టం ను ఆమోదించినట్లే నని అన్నారు. ఈ చట్టంకి అనుకూలంగా గతం లో వైసిపి ,టిడిపి ఎం.పి లు పార్లమెంట్ లో అనుకూలంగా ఓటు వేసారని దీనిని బట్టి అయాయ పార్టీలు ఎవరి పక్షాన ఉన్నాయో కార్మికులు అర్థం చేసుకోవా లని అన్నారు. సి ఐ టి యు జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆటో ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని బహుళజాతి సంస్థలకు కట్ట బెట్టేందుకు ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమం లో సి.ఐ.టి.యు. జిల్లా నాయుకులు కె ఈశ్వరరావు,భీమిలి మండ లం సి ఐ టి యు అద్యక్షుడు ఎస్.అప్పల నాయుడు, కార్యదర్శి నీలాతి.రాము, సి ఐ టి యు డివిజన్ నాయుకులు రవ్వ నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల కమిటీ ఎన్నికలు

భీమునిపట్నం స్థానిక మున్సిపల్ హైస్కూల్‌లో సోమవారం పాఠశాల తల్లి దండ్రుల కమిటీ ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికల్లో చైర్ పర్సన్ గా మరడ లక్ష్మి వైస్ చైర్ పర్సన్ గా కొక్కిరి భారతీ లను ఏకగ్రీవ ంగా కమిటీ మెంబరు ఎన్ను కున్నారు, సభ్యులుగా గుర్రాల పండరి నాథ్, పాసి స్వర్ణలత లను ఎన్నుకున్నారు ఎన్నికలు పాఠశాల హెచ్ఎం సిహెచ్ సింహాచలం ఆద్వర్యం జరిగాయి. పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల విద్యా పరమైన తరగతికి చేపట్టాల్సిన చర్యలు గురించి చర్చించారు అలాగే స్థానిక గవర్నమెంట్ హై స్కూల్ పాఠశాల ఎన్నికలు వాయిదా పడ్డాయి. అలాగే 18 వార్డ్ పండిట్ నెహ్రూ ప్రాథమి కు ఉన్నత పాఠశాల చైర్ పర్సన్ గా అంగ ఉష, వైస్ చైర్ పర్సన్ గా చెన్న పుష్ప లు ఎంపికయ్యారు ఈ పాఠశాల ఎన్నికలు హెచ్ఎం డి ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగాయి.






# జ్యూట్ మిల్ కార్మికులకు బోనస్ బాండ్లు పంపిణి



భీమునిపట్నం: చిట్టివలస జ్యూట్ మిల్ బంతాట మైదానంలో మంగళవారం సమావేశం జరిగింది ఈ సభ లో కార్మికులను ఉద్దేశించి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి. శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక సంఘాలు అన్ని కష్టపడి ఎన్నో పోరాటాలు చేశారని. దురదృష్ట సాత్తు జ్యూట్ మిల్ తిప్పలేకపోయారని .కాని కార్మికులు కు నష్టపరిహారం అలాగే కార్మికులకు అందవలసిన ప్రతి పైసా ఇచ్చే వరకు నేను మీకు అందుబాటులో ఉంటానని అన్నారు . అలాగే జ్యూట్ క్వాటర్స్ లో ఉన్న కార్మికులు కి ప్రభుత్వం ద్వారా ఇల్లులు వచ్చేటట్లు ఎం ఆర్ ఓ కీ చెప్పి ప్రతి ఒక్కరు కి ఇల్లు వచ్చేటట్లు గా చూస్తాని ని హామీ ఇచ్చారు. అనంతరం ముందుగా రావాల్సిన బోనస్ బాండ్ లను యజమాని బజారియ మంత్రి చేతులు మీదుగా విడుదల చేశారు. అలా గే 50.మంది కార్మికులు కి చెక్ లను అందజేశారు. మిగతావి కార్మికులకు అకౌంట్ ల్లో పడతాయని యజమాని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాలు నాయకులు, కె వరహాలరాజు,జీరు.వెంకటరెడ్డి.చిల్ల వెంకటరమణ, సరగడ సూరిబాబు,అల్లు బాబురావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. కరుణాకర్ రెడ్డి, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# రఘు విద్యాసంస్థలో జాతీయ సేవాపదకం ఆవిర్భావ స్వర్ణోత్సవాలు



భీమునిపట్నం: భీమిలి మండలం దాకమర్రిలో ఉన్న రఘు కళాశాలలో మంగళవారం జాతీయ సేవాపదకం ఆవిర్భావ స్వర్ణోత్సవాలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కామేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎ విఎన్ కళాశాల విశ్రాంతి ప్రిన్సిపాల్ నరవ ప్రకాష్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు ఎన్ ఎస్ ఎస్ ప్రాముఖ్యతను, వాలంటీర్ల పాత్రను వివరించారు. అనంతరం వివిధ కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తమ వాలంటీర్ల కు ప్రశంసాపత్రాలు ఎ విఎన్ కళాశాల విశ్రాంతి ప్రిన్సిపాల్ నరవ ప్రకాష్ అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ సేవా, సామాజిక బాధ్యత. మానవ విలువలు మరియు సాంకేతిక నైపుణ్యాన్ని సరి అయన మార్గంలో ఉపయోగించు కోవాలని ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల కు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లు బి ఎస్ వి రెడ్డి, మణికంటేశ్వరరావు, జాస్మిని, వివిద విబాగాల అద్యాపకులు పాల్గొన్నారు.

ఈ జాతీయ సేవాపదకం ఆవిర్భావ స్వర్ణోత్సవాలు ఘనంగా జరిపినందుకు రఘు విద్యాసంస్థల చైర్మన్ కలిదిండి రఘు ఎన్.ఎస్, ఎస్. వాలంటీర్ల ను, అద్యాపకులను అభినందించారు.

# ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన ముగ్గురు మావోయిస్టులకు పోస్టుమార్టం పూర్తి

**చింతపల్లి ఏఎస్పీ సతీష్‌కుమార్**



నర్సీపట్నం: ఈ నెల 22న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన ముగ్గురు మావోయిస్టులు బుద్రి, విమల, అజయ్‌ల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందని చింతపల్లి ఏఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. సోమవారం రాత్రి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి చేరుకున్న మృతదేహాలకు చింతపల్లి ఏఎస్పీ సతీష్‌కుమార్ నేతృత్వంలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి జరిగే మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా గ్రేహౌండ్స్ పార్టీని అప్రమత్తం చేశామన్నారు. దీంతో పాటు విశ్వసనీయ సమాచారం మేరకు జీకేవీధి మండలంలో గ్రేహౌండ్స్ పార్టీ తిరుగుతుండగా అదే సమయంలో మావోయిస్టు పార్టీ సభ్యులు వారికి ఎదురవడం జరిగిందన్నారు. దీంతో ఆదివారం మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట మధ్యలో రెండు వైపుల నుంచి కాల్పులు జరిగాయని, ఈ ఘటనలో వీరు చనిపోవడం జరిగిందన్నారు. మరలా సోమవారం సాయంత్రం మరోసారి మావోయిస్టులు తారసపడటంతో కాల్పులు జరిగాయని, ఈ ఘటనలో మరో ఇద్దరు మావోయిస్టులు మరణించడం జరిగిందన్నారు. వీరిలో మొదట ముగ్గుర్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి పంచనామా, పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందన్నారు. మిగిలిన రెండు మృతదేహాలను నర్సీపట్నం తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తామన్నారు. వీరి బంధువులు వస్తే మృతదేహాలను అప్పగించడం జరుగుతుందని తెలిపారు.

# జాతీయ సేవాపదకం ఆవిర్భావ స్వర్ణోత్సవాలు



భీమునిపట్నం:స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ సేవాపదకం ఆవిర్భావ స్వర్ణోత్సవాలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. గ్లోరీ దయా కుమారి అధ్యక్షతన జరిగాయి.ఈ కార్యక్రమానికి భీమిలి ఐ సి డి ఎస్ ప్రొజెక్ట్ ఆఫీసర్ బి.వెంకటేశ్వరి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు ఎన్ ఎస్ఎస్ ప్రాము ఖ్యతను, వాలంటీర్ల పాత్రను వివరించారు.అనంతరం ఆటల పోటిల్లో గెలుపొందిన వారికి ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి నాగ లక్ష్మమ్మ బహుమతులు అందజే సారు. అలాగే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ 50 వ వార్షికోత్సవం సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ విదులు మరియు లక్ష్యలను గురించి విద్యార్థిని విద్యార్థులకు ప్రోగ్రాం ఆఫీసర్ పి వేణుగోపాల్ తెలియజేసారు. అనంతరం పౌష్టిక ఆహారం అందిద్దాం ఫిట్ ఇండియా నిర్మిద్దాం అనే నినాదం తో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని కళాశాల ప్రిన్సిపల్ పి.ఉమారాణి ప్రారంభించారు,దీనిలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

# బ్రాండిక్స్ లో న్యాయ విజ్ఞాన సదస్సు




అచ్యుతాపురం : బ్రాండిక్స్ లో జిల్లా న్యాయాధికారి సంస్థ వారి సహకారంతో బ్రాండిక్స్ భారత బాగస్వామి దొరస్వామి న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని మంగళవారం ఎర్పాటు చేశారు.

ఈ సదస్సులో న్యాయవాదులు మహిళా చట్టాలపై ,ఉచిత న్యాయ సహకారం పొందే అవకాశాలపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ఉద్యోగుల కమిటి మెంబర్స్ ,హెచ్ ఆర్ లు ,లీడర్స్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు కృషి



సింథియా: నియోజకవర్గ ప్రజలు ఎదుర్కోం టున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పశ్చిమ నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు స్పష్టంచేసారు. మంగళవారం జీవీయంసీ 47వ వార్డు హిమాచల్ నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే గణబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా స్థానిక ప్రజలు అందించిన వినతులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలను తమదృష్టికి తీసుకువస్తే పరిష్కరించేదిశగా చర్యలు చేపడతామన్నారు. సంబందిత అధికారులు దృష్టికి తీసుకెళ్ళి తక్షణమే సమస్య పరిష్కరించేవిధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము, రేవళ్ళ సత్యనారాయణ, నక్కలక్ష్మణరావు, మహిళలు, తెదేపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకపాలనయే భాజపా ప్రభుత్వ ధ్యేయం

సింథియా: దేశంలో పారదర్శక పాలనతో పాటు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా భాజపా ప్రభుత్వం ముందుకుపోతుందని రాష్ట్ర భాజపా ఆర్గనైజింగ్ కార్యదర్శి మధుకర్జీ పేర్కొన్నారు. జీవీయంసీ 47వ వార్డు బూత్ నెం.78లో ఇంచార్జ్ పొలిమేర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంస్థాగత ఎన్నికలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో భాజపా ప్రభుత్వం ఒక్కటే సుస్థిర పాలనను అందించగలదని అన్నారు. భాజపా పాలన పట్ల దేశ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, ప్రపంచ దేశాలు కూడా గౌరవిస్తుయని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో భాజపా విజయం సాధించాలని, అందుకు భాజపా బలోపేతానికి భాజపా శ్రేణులు సైనికులలాగా పనిచేయాలని కోరారు. కేంద్రంలోని మోది పాలనలో ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్కరికీ చేరేవిధంగా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. బడుగుబలహీన వర్గాలకు మేలు చేసేవిధంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రజలతో మమేకమైన భజాపాను పటిష్టపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్రకార్యదర్శి కాశీవిశ్వనాథరాజు, సిటీ అధ్యక్షులు యం.నాగేంద్ర, సీటీ జనరల్ కార్యదర్శి రవీంధ్రరెడ్డి, నాయకులు కేశవకాంత్, కె.విజయబాబు, భాజపా సభ్యులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉక్కు కార్మికుల వినూత్న కృషికి ప్రతిష్టాత్మక

# 'విశ్వకర్మ రాష్ట్ర పురస్కార్'



గాజువాక: విశాఖ ఉక్కు కార్మికులు చేసిన వినూత్న కృషికి ప్రతిష్టాత్మకమైన 'విశ్వకర్మ రాష్ట్ర పురస్కార్' అవార్డు దక్కింది. న్యూ ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర కార్మిక, ఉపాధిశాఖ మంత్రి సంతోష్ గంగ్వార్ చేతులమీదుగా ఈ అవార్డులను ఉద్యోగులకు ప్రధానం చేసారు. అతి క్లిష్టమైన పనిని అతితక్కువ సమయం 56 రోజులలో టర్పాడోలాడిల్‌ను రిపేర్ చేసి పునరుద్ధరించడం ద్వారా సంస్థ ఉద్యోగులు ఈ అవార్డులకు ఎంపికయ్యారు. టర్పెడో లాడిల్ కార్లు 1500టిసి ° 300టి హాట్ మెటల్‌ను బ్లాస్ట్ ఫర్నేస్ నుంచి ఎల్‌డి కన్వర్టర్స్ ఆఫ్ ఎస్ఎంఎస్ లకు రావాణా చేయడానికి రూపొందించబడ్డాయి. నౌక మొత్తం పొడవు 19.60మీటర్లు. టార్పెడో లాడిల్ వాడకం సమయంలో నౌకవైకల్యానికి గురై దెబ్బతింది. దీనిని పునరుద్ధరించడానికి బయట ఏజెన్సీలకు అప్పగించేందుకు సంస్థలోని భి.ఎఫ్. విభాగం ప్రయత్నించింది. అయితే దీనికి సుమారు 1.2కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసిన సంస్థ, అధిక వ్యయం అవుతుందని కారణంగా ఇది కార్యరూపం దాల్చలేదు.

దీంతో సంస్థలోని స్టీల్ స్ట్రక్చరల్ షాప్ ఆఫ్ ఇంజనీరింగ్ షాప్స్ అండ్ ఫౌండ్రీ (ఇఎస్అండ్ ఎఫ్) కు చెందిన డి.దేవదానం నేతృత్వంలో ఎస్.ఈశ్వరావు, డి.శ్రీనాదరావు, బి.ధర్మారావు, ఎ.సత్తిబాబు, బి.అప్పలరాజులు అంతర్గత వనరులు, స్వాభావిక నైపుణ్యాలను ఉపయోగించి అతి తక్కువ సమయం 56 రోజులలో ఈ పనిని పూర్తిచేసి పునరుద్ధరించారు. దీంతో కేంద్ర కార్మిక శాఖ ఉక్కు ఉద్యోగుల కృషికి పలితంగా ఈ అవార్డుకు ఎంపిక చేసింది.

ఈ సంధర్భంగా సంస్థ సి.యం.డి. రథ్ మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో క్లిష్టమైన పనిని పూర్తిచేసి సంస్థకు భారీ మొత్తంలో ఆదాచేసారని అన్నారు. వారి విశేషమైన పనితీరును అభినందిస్తూ, అవార్డులు నిజంగా ఒక క్లిష్టమైన ఉద్యోగాన్ని వినూత్నంగా చేపట్టడంలో వారి నిబద్ధతను ప్రతిబింబిస్తా యని,అంకిత భావంతో చేయడంద్వారా అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందని స్పష్టంచేశారు.

# సీఎంఆర్‌లో దసరా, దీపావళి సెలబ్రేషన్స్

- షాపింగ్ చేయండి.. రూ. 50 లక్షల బహుమతులు గెలుచుకోండి
- ప్రత్యేక ఆఫర్లు ప్రకటించిన సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ

తిరుపతి / రాజమండ్రిః ప్రముఖ వస్త్ర, ఆభరణాల వ్యాపార సంస్థ సీ..ఎం.ఆర్. దసరా మరియు దీపావళి సెలబ్రేషన్స్ సెప్టెంబరు 25 నుండి అక్టోబరు 28 వరకు నిర్వహించనున్నట్లు సి.ఎం.ఆర్. అధినేత మావూరి వెంకటరమణ తెలియజేశారు. ఈ సందర్భంగా సి.ఎం.ఆర్. అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్, వి.వి.మహల్ రోడ్, తిరుపతి షోరూమును ప్రారంభించి ఏడాది కావస్తున్న సందర్భంగా మా తిరుపతి కస్టమర్లను దృష్టిలో ఉంచుకుని ప్రజలు దసరా దీపావళి పండుగలు మరింత ఉత్సాహంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ.... 50 లక్షల రూపాయల విలువచేసే బహుమతులు లక్కీడ్రా ద్వారా అందచేయటం జరుగుతుందన్నారు. రూ. 500 వస్త్రాల కొనుగోలుపై ఒక లక్కీడ్రా కూపను చొప్పున, రూ. 2500 బంగారు మరియు వెండి ఆభరణాల కొనుగోలుపై ఒక లక్కీడ్రా కూపన్ చొప్పున ఇవ్వబడును. కావున తిరుపతి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి కుటుంబం దసరా, దీపావళి ఉత్సవాలు ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నామని సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ తెలియజేశారు.

**లక్కీడ్రా వివరములు**

రూ.50 లక్షల రూపాయల విలువ చేసే బహుమతులను డైలీ డ్రా, వీక్లీ డ్రా మరియు బంపర్ డ్రాలుగా ప్రకటించటం జరిగిందన్నారు. డైలీ డ్రాలో 5 బహుమతులు గెలుపొందే అవకాశం కలదు, ప్రతి ఆదివారం తీసే వీక్లీ డ్రాలో 6 బహుమతులు గెలుపొందే అవకాశం కలదు, బంపర్ డ్రాలో 6 బహుమతులతో పాటు 2 మారుతీ ఆల్టో కారులు గెలుచుకునే అవకాశం ఉందన్నారు. డైలీ డ్రాలో 24 ఎల్.ఇ.డి. టి.వి.లు-33, వాషింగ్ మెషిన్స్ - 33, ప్యూర్ ఇట్లు - 33, లక్ష్మీ గ్రైండర్లు - 33, ఎలక్ట్రికల్ కుక్కర్లు - 33,

**వీక్లీ డ్రాలో:**

రాయల్ ఇన్ఫీల్డ్ బులెట్లు - 2, యమహా ఫ్యాషినో స్కూటీలు -9, ఫ్రిజ్లు - 7, మైక్రోవోవెన్లు - 7, వాషింగ్ మెషిన్లు - 7, 32 ఎల్.ఇ.డి. టి.వి.లు-7,

**బంపర్ డ్రాలో :**

దసరా (8-10-19) మారుతీ ఆల్టో కారు ఒకటి బంపర్ డ్రాలో : - దీపావళి (28-10-19) మారుతీ ఆల్టో కారు ఒకటి గెలుచుకునే అద్భుతమైన అవకాశం ఉంది.






# తల్లిదండ్రులే నిజమైన రోల్ మోడల్స్

- వారు గర్వించే స్థానానికి ఎదగండి
- లక్ష్యం లేని వారే నిజమైన పేదవారు
- ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగండి
- వ్యక్తిత్వం ప్రధానం-బాధ్యతా యుత పౌరులుగా నిలవండి
- ఎన్ఎస్ఎస్ స్వర్ణోత్సవ సభలో వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ప్రతీ విద్యార్థికి తల్లిదండ్రులే నిజమైన రోల్ మోడల్స్ అని, వారు గర్వించే స్థాయికి యువతరం ఎదగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ టిఎల్ఎన్ సభా మందిరంలో నిర్వహించిన జాతీయ సేవా పథకం స్వర్ణోత్సవ సంబరాలలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ప్రాంగణం వెలుపల మెక్కలు నాటారు, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోలేని వారే నిజమైన పేదవారని, యువత తమ లక్ష్యాన్ని స్థిరపరచుకుని, ప్రణాళికా బద్దంగా దానిని చేరుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. ఉన్నత వ్యక్తిత్వమే మనకు నిజమైన ఆస్థిగా నిలుస్తుందని, బాధ్యతాయుత పౌరులుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. యువత వ్యసరాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.

ఎన్ఎస్ఎస్ పూర్వ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ పి.రామచంద్ర రావు మాట్లాడుతూ సానుకూల దృక్పధాన్ని విద్యార్థులు కలిగి ఉండాలని సూచించారు. ఐదు దశాబ్ధాల క్రితం 40 వేల మందితో ప్రారంభమైన ఎన్ఎస్-ఎస్ నేడు 50 లక్షల మంది సభ్యులతో అతిపెద్ద సేవా విభాగంగా నిలుస్తోందన్నారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ మాట్లాడుతూ విద్యార్థుల సామర్ధ్యాలను వెలికితీసే వేదికగా జాతీయ సేవా పథకం నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో, విశ్వవిద్యాలయం స్థాయిలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు, వలంటీర్లకు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి, డాక్టర్ ఎన్.వి.యస్ సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 44 సంవత్సరాలుగా ఎన్ఎస్ఎస్‌కు విశిష్ట సేవలు అందించిన డాక్టర్ పి.రామచంద్రరావును సత్కరించి, జ్ఞాపిక బహూకరించారు.




# విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**పేరెంట్స్ కమిటీ ఎన్నికలు.. 63 శాతం ఏకగ్రీవం .. విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్**

అమరావతి: విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకే ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ ఎన్నికలు నిర్వహించామని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఒకేరోజు రికార్డు స్థాయిలో 96 శాతం పాఠశాలల్లో ఎన్నికలు జరిపామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 46,612 పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించామన్నారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా పేరెంట్స్ కమిటీ ఎన్నికలు జరిపామని మంత్రి చెప్పారు. 63 శాతం పాఠశాలల్లో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయని తెలిపారు.





## సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు బుమ్రా దూరం

ముంబయి: భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా సౌతాఫ్రికాతో జరిగే టెస్టు సిరీస్‌కు గాయం కారణంగా దూరమయ్యాడు. అతని స్థానంలో సీనియర్ బౌలర్ ఉమేష్ యాదవ్ జట్టులోకి వచ్చాడు. బుమ్రా గత వెస్టిండీస్ సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన విషయం తెలిసిందే. ప్రొటీస్‌తో జరిగే టెస్టు సిరీస్ గురించే అతనికి టీమ్ మేనేజ్‌మెంట్ టీ-20 సిరీస్‌లో విశ్రాంతినిచ్చింది. కానీ జస్ప్రీత్ ఈ సిరీస్‌లో ఆడడం లేదని బీసీసీఐ తెలిపింది. అందుకు గల కారణాలను బీసీసీఐ వివరించింది. బుమ్రా నడుము కింది భాగంలో ఫ్యాక్చర్ అయినట్లు వైద్యులు ధృవీకరించారు.

## హైదరాబాద్‌ను ముంచెత్తిన వర్షం

హైదరాబాద్: నగరంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మెహిదీపట్నం, గచ్చిబౌలి, ముషీరాబాద్, గాంధీనగర్, చిక్కడపల్లి, అశోక్‌నగర్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి సహా పలు ప్రాంతాలు గంటపాటు ఎడతెరిపి లేకుండా కుండపోత వర్షం కురిసింది. దీంతో రోడ్లపై భారీగా వర్షపు నీరు నిలిచిపోయింది.




# ఇండో-పాక్ సరిహద్దులో భూకంపం..

న్యూఢిల్లీః ఇండియా, పాకిస్థాన్ సరిహద్దులో భూకంపం సంభవించింది. ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్, కశ్మీర్ సహా పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు వచ్చాయి. జనం భయంతో పరుగులు తీశారు. భూప్రకంపనలు దేశ రాజధాని ఢిల్లీ సహా ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల ప్రజలను వణికించాయి. ఇండో-పాక్ సరిహద్దు ప్రాంతంలో మంగళవారం (సెప్టెంబర్ 24) భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.3గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. పలు చోట్ల భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తమ ప్రాణాలు కాపాడుకోవడానికి ఇళ్లు, ఆఫీసుల నుంచి బయటకు పరుగులు తీశారు. లాహోర్‌కు వాయవ్య దిశగా 173 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్సులోని రావల్పిండి పట్టణం ఈ భూకంప కేంద్రానికి సమీపంగా ఉంది. ఇస్లామాబాద్, లాహోర్, పెషావర్ ప్రాంతంలో భూమి కంపించింది. 8 నుంచి 10 సెకండ్ల పాటు భూమి కంపించింది. ఈ భూకంప ప్రభావం పాకిస్థాన్‌పైన తీవ్ర ప్రభావం చూపినట్లు కనిపిస్తోంది. అయితే.. ప్రాణ, ఆస్తి నష్టాలకు సంబంధించిన సమాచారం తెలియరాలేదు. పలుచోట్ల భూమి కంపించిన, ప్రజలు పరుగులు తీస్తున్న దృశ్యాలను కొంత మంది నెటిజన్లు సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు. కశ్మీర్‌లోనూ



ఈభూకంపం కొంతమేర ప్రభావం చూపినట్లు కనిపిస్తోంది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com